


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

ఆదివారం | 3 ఆగస్టు 2025 | పేజీలు 8





# కూటమి పాలనలో 'రైతేరారాజు'

అన్నదాత ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షం - సాగుకు సాయం, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తాం

వ్యవసాయ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తాం

చంద్రన్న ఉన్నంత వరకు రైతన్నలకు కష్టం రానివ్వను - 'సూపర్ సిక్స్' ప్రజలు, రైతులకు కొండంత భరోసా

తూర్పువీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' పథకం ప్రారంభం - రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి



4,5 లో...

## దర్శి అభివృద్ధి బాధ్యత నాది..
# ప్రజల అభివృద్ధి బాధ్యత మీది

- గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి గాలికొదిలేసిన ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తా
- తూర్పువీరాయపాలెం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి
- గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్‌ను ఆదేశించిన సీఎం చంద్రబాబు
- దర్శి ప్రాంత అభివృద్ధికి సీఎం చంద్రబాబు అనుకూలత
- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విన్నపాలకు స్పందించిన సీఎం

5 లో...



# సీఎం చంద్రబాబు పర్యటన సక్సెస్

**తూర్పువీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' పథకం ప్రారంభం**

**తరలివచ్చిన రైతులు, కూటమి నేతలు, టిడిపి శ్రేణులకు కృతజ్ఞతలు**

**ఘన స్వాగతం పలికిన ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్‌సాగర్**





దర్శి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శి పర్యటన విజయవంతం అయ్యింది. మండలంలోని తూర్పువీరాయపాలెంలో శనివారం సీఎం చంద్రబాబునాయుడు 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ప్రారంభించారు. రైతులకు నేరుగా నగదు బదిలీ చేశారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఏడాదికి రూ.20 వేలు ఇచ్చే అన్నదాత సుఖీభవ మొదటి విడత రూ.7 వేలను రైతులకు అందజేశారు. చంద్రబాబు పర్యటనలో పాల్గొన్న దర్శి ప్రాంత కూటమి నేతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

మిగతా 4లో



# అన్నదాతల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత ఏఎంసి చైర్మన్‌లదే

సీఎం చంద్రబాబును సన్మానించిన ఏఎంసి చైర్మన్ దంపతులు

ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావులను అభినందించిన సీఎం

5 లో...





## కొల్లూరులో తల్లిపాల వారోత్సవాలు

కొల్లూరు, మేజర్‌న్యూస్: అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని లక్ష్మీదేవి ఆదేశాల మేరకు కొల్లూరు, దోనేపూడి సెక్టార్ సూపర్వైజర్లు రజని ఫజరన్నిసాలు కొల్లూరు, దోనెపూడిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు నిర్వహించిన సమావేశంలో సూపర్వైజర్లు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డల ఎదుగుదలకు దోహదపడతాయని అన్నారు. తల్లిపాలలో ఎన్నో పోషకాలు ఉంటాయని బిడ్డలకు తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు. 1 తేదీ నుండి 7 తేదీ వరకు జరిగే ఈ వారోత్సవాలను అంగన్వాడీ కేంద్రాల్లోని తల్లులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆదిలక్ష్మి, అరుణ, సత్యవతి, నీరజ, ఆశా కార్యకర్తలు, తల్లులు గర్భవతులు పాల్గొన్నారు.



## చావలిలో తల్లిపాల వారోత్సవాలు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: పుట్టిన బిడ్డకు గంట వ్యవధి లోపే త ల్లి పాలు పట్టడం ద్వారా ఆ పాలు మొట్టమొదటి వ్యాధి నిరోధక టీకా లాగా పనిచేస్తుందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ అమృతవాణి తెలియజేశారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం వేమూరు మండలం చావలి గ్రామంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా తల్లిలో పాల ఉత్పత్తి పెరగడంతో పాటు బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటారని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎం పద్మజ,ఆదిలక్ష్మి,పి పద్మజ,డి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

బాపట్ల మేజర్ న్యూస్: పుట్టిన బిడ్డకు మొదటి గంటలోపే తల్లిపాలు ఇవ్వడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఏరియా వైద్యశాలలో ప్రసూతి విభాగంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకొని ఈనెల 1 నుండి 7 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది. దానిలో భాగంగా బాపట్ల ఏరియా హాస్పిటల్ లోని ప్రసూతి విభాగ వార్డులో బాలింతలకు తల్లిపాల ఆవశ్యకత గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ విజయమ్మ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మావతి, డాక్టర్ శాంతి వైష్ణవి, డాక్టర్ లలిత రాజేశ్వరి, డాక్టర్ మౌనిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో కదిరి బాబురావు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన నీటిసంఘం అధ్యక్షుడు దొనపాటి మోహనరెడ్డి సోదరుడు సుధాకరరెడ్డి కుమారుడు మహేంద్ర వివాహం సంధర్భంగా శనివారం కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు కోవిలంపాడు గ్రామంలో వారి నివాస గృహానికి వెళ్లి పెండ్లికుమారుడు మహేంద్రను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు వెంట పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, స్థానికులు ఉన్నారు.

## అన్నదాత సుఖీభవలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ తొలి విడత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని, సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని శనివారం అనగా ఈనెల 2 నుండి అమలు చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట మేరకు రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ.20 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు. మొదటి విడతగా కేంద్రం ఇచ్చిన రూ. 2 వేల తోపాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.5,000 జత చేసి మొత్తం రూ.7,000 లను రైతుల ఖాతాల్లో వేశమన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 రైతులకు లబ్ది చేకూరనుంది. ఇప్పటికే ఈ పథకం కోసం రూ.2,342 కోట్లు ఇప్పటికే విడుదల చేశామన్నారు. ఎవరికైనా సందేహం ఉంటే 155251 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. బాపట్ల నియోజకవర్గం లో 18,385 మంది రైతులకు రూ.12.39 కోట్లు ఈ పథకం కింద అందిస్తున్నామని తెలిపారు. అన్నదాత తోనే దేశ ప్రగతి సాధ్యమని నమ్మిన పార్టీ టీడీపీ. అందుకే పార్టీ జెండా లోనే నాగలి గుర్తు ఉంటుందని అన్నారు. నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఏపూరి భూపతి రావు, ఈస్ట్ బాపట్ల సొసైటీ చైర్మన్ తాత హరిచంద్ర ప్రసాద్, జమ్ములపాలెం సొసైటీ చైర్మన్ చెన్నుపాటీ కిషోర్ బాబు, అధికారులు రైతులు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ ప్రారంభించిన డాక్టర్ గ్లోరీ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని, సంగుపాలెం రైతు భరోసా కేంద్రం నందు స్థానిక శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని మండల మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యానెట్ సౌపాటి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2025లో రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అన్నదాత సుఖీభవ పథకం ప్రవేశపెట్టింది. సూపర్ సిక్స్ పథకాలలో అత్యంత ప్రాధాన్యమైన అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవం చేయటం చాలా సంతోషకరం. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు పక్షపాతి, మన స్థానిక శాసన సభ్యులు నరేంద్ర వర్మ రైతు బిడ్డ ఈ పథకం కింద ప్రధానంగా రాష్ట్రంలోని రైతులకు ఆర్థిక సహాయం అందించడం, రైతుల పెట్టుబడి ఖర్చులను తగ్గించడం, పంటల విక్రయానికి సులభతరం చేసే విధానాలు అమలు చేయడం ప్రధాన లక్ష్యం. ఈ పథకం ద్వారా రైతులకు పెట్టుబడికి కావలసిన మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తుంది. రైతుల ఆర్థిక భద్రతను మెరుగుపరచడం.రైతులు నష్టపోకుండా, పంటల వేసేనాటికి అవసరమైన పెట్టుబడి సాయం అందించడం. ఈ సందర్భం గా గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివకుమారి, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పొగాకు రైతులను ఆదుకోండి: రాంబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పొగాకు రైతుకు ప్రభుత్వ హామీలు అమలు చేయాలని కంపెనీలు సహాయ సహకారాలు అందించాలని గిట్టుబాటు ధర కల్పించాలని అమ్మిన పంటకు సకాలంలో చెల్లింపులు చేయాలని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి రాంబాబు డిమాండ్ చేశారు. బాపట్ల పట్టణం రథం బజార్ వైయస్సార్ సిపి బాపట్ల నియోజకవర్గ కార్యాలయం కోన భవన్ లో రాంబాబు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొగాకు రైతుకు ప్రభుత్వ హామీలు అమ్ములు కావట్లేదని కంపెనీలు సహాయ నిరకరణ చేస్తున్నారని గిట్టుబాటు ధర లేదని పండిన పంటకు సకాలంలో చెల్లింపులు జరగట్లేదని అన్నారు. మార్చి 23న బాపట్ల వేదికగా సమావేశం నిర్వహించామని పొగాకు రైతుకు జరగవలసిన మేలు ఆవశ్యకతను తెలియజేశామన్నారు. పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని పర్చూరు నియోజకవర్గంలో ధర్నా నిర్వహించామని అన్నారు. ఇంకొల్లులో ర్యాలీ నిర్వహించామని, జిల్లా అధ్యక్షుడు మెరుగు నాగార్జున, రాజ్యసభ సభ్యుడు వై వి సుబ్బారెడ్డి అనేకసార్లు పొగాకు కొనుగోలుకు అధికారుల చుట్టూ తిరిగి అర్జీలు అందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్ జనసేనకు ఇవ్వాలి: కోకి రాజశేఖర్‌రెడ్డి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ బాపట్ల కు కేటాయించాలని జనసేన పార్టీ దివ్యాంగుల జన సైనికుడు కోకి రాజశేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎన్జీవో రిక్రియేషన్ సెంటర్ లో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికులు, దివ్యాంగుల సంఘాల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం బాపట్ల జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిశేషు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం నుండి పార్టీతో కలిసి పనిచేసిన దివ్యాంగులకు పార్టీలో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ దివ్యాంగుల విభాగం ఏర్పాటుకు అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని తెలి పారు. కోకి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ జనసేన పార్టీకి ప్రకటించాలి అని డిమా ండ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా దివ్యాంగుల సంఘం నాయకురాలు ఆరా అనిల్ కుమారి మాట్లాడుతూ పంచాయతీ వార్డు మెంబర్ నుండి పార్లమెంట్ వరకు దివ్యాంగులకు 5% రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కంది వెంకట రెడ్డి, రవి, రాంబాబు, కోటేశ్వరరావు, దివ్యంగుల సంఘాలు నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు, వీర వనితలు పాల్గొన్నారు.




## ఐలవరం వాసులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించిన ఆనందబాబు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన నలుగురు అనారోగ్యంతో ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స లు చేఇంచుకున్నారు. చికిత్సల కొరకు అయిన బిల్లు లను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు ల రూపంలో పట్టెం విజయలక్ష్మి కి రూ 75,000 లు,చందలూరి శివపార్వతి కి రూ 20,524 లు, బండారు వెంకట శేషాద్రి కి రూ15,000 లు,గుద్దంటి మల్లిఖార్జునరావు కు రూ 13,500 లు కలసిమొత్తం రూ 1,24,024 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపం లో మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాచర్ల నాగరాజు,దీపాల శివప్రసాద్,అనగాని ఏడుకొండలు,డోగుపర్తి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


## పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించిన వైఎస్ జగన్

రేపల్లె, మేజర్‌న్యూస్: వైఎస్సార్సీపీ వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరికూటి అశోక్‌బాబుతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించిన వైయస్ జగన్ వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో సాగునీటి కాలువలు గుర్రపు డెక్కతో నిండిపోయి పంటపొలాలకు నీరు రావడం లేదంటూ రైతుల కష్టాలపై రేపల్లెలో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ వేమూరు నియోజకవర్గ ఇంఛార్జ్ వరికూటి అశోక్ బాబుపై పోలీసుల దాడిని వైయస్ జగన్ తీవ్రంగా ఖండించారు. రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన్ను వైయస్ జగన్ ఫోన్‌లో పరామర్శించారు. వేలాదిమంది రైతుల తరుపున పోరాడుతూ, వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు అశోక్‌బాబు చేస్తున్న ప్రయత్నాన్ని అణిచివేయాలని చూడడం దారుణమన్నారు. రైతాంగానికి మంచి జరిగే కార్యక్రమం చేయడం అభినందనీయమని అశోక్‌బాబును ప్రసంసించారు. తనపై పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించిన తీరును అశోక్‌బాబు వైయస్ జగన్‌కు వివరించారు. అశోక్‌బాబు ఆరోగ్య వివరాలు తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలన్నారు. అశోక్‌బాబుకు అవసరమైన పూర్తి సహాయసహకారాలు పార్టీ నుంచి అందుతాయని వైయస్ జగన్ భరోసానిచ్చారు.



# కూటమి పాలనలో ప్రజలు, రైతులు సుభిక్షం

## అన్నదాత సుఖీభవ చెక్కుల పంపిణీలో దామచర్ల సత్య



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర పరిపాలించడం గత సైకో పరిపాలన ప్రజలు విసిగి చెంది గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లతో సైకో పరిపాలనకు తరిమికొట్టారని రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు. శనివారం కే.బిట్రగుంట గ్రామంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ రాష్ట్రాన్ని సైకో పరిపాలన అల్లా కొల్లం చేసి అప్పులు పాలు చేసిన సైకో పాలనకు ప్రజలే బుద్ధి చెప్పారని ఇక సైకో పరిపాలన రాదని మంచి ప్రభుత్వం పేదల ప్రభుత్వం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అతని కుమారుడు నారా లోకేష్ ఆధ్వర్యంలో చేపట్టి పేద ప్రజల పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని మరోసారి గుర్తు చేశారు. కొండేపి నియోజకవర్గానికి అభివృద్ధి బాటలో నడిపిస్తానని గత ప్రభుత్వంలో ఎటువంటి ఈ నియోజకవర్గంలో అభివృద్ధి చోటు చేసుకోలేదని మరోసారి గుర్తు చేశారు. ప్రజల సంక్షేమ కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అన్నారు ఆగస్టు 15వ తేదీ నుంచి తర్వాత ప్రతి మహిళకు శ్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు సౌకర్యం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకంలో ఈ కార్యక్రమం ప్రారంభిస్తారన్నారు. సైకో పరిపాలన మాటలు ప్రజలు నమ్మవద్దని మోసపోవద్దని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి యువ నాయకుడు దాసరి వినోద్, వెంకట్, బ్రహ్మయ్య, సిహెచ్ సురేష్ పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

పొదిలి, మేజర్ న్యూస్: మండలంలోని కుంచేపల్లి గ్రామపంచాయతీఅన్ని రైతు సేవా కేంద్రంల నందు శనివారం అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్‌కు సంబంధించిన ప్రధాన మంత్రి , ముఖ్యమంత్రి ద్వారా రైతులకు అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ నిధులు విడుదల చేశారు. ఆ కార్యక్రమం సంబందించిన ప్రత్యక్ష ప్రసారం ను రైతులు వీక్షించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకానికి సంబంధించి మండలం లో 8363 మంది రైతులకు గాను మొదటి విడత కింద రూ.5,85,41000 ల నిధులు రైతుల ఖాతా నందు జమ చేశారు. ఇందులో భాగంగా మండలంలోని కుంచేపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసాహెబ్, టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికూటి అనిల్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, అంజిరెడ్డి, పేరం గోవింద్ రెడ్డి గ్రామ రైతు సోదరులు పాల్గొని అన్నదాత సుఖీభవ కార్యక్రమంకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.

## 500 మంది విద్యార్థులకు ఉచిత వైద్యపరీక్షలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేటలోని మోడల్ ప్రైమరీ స్కూల్‌లో శనివారం చీరాలకు చెందిన శ్రీ సాయి పిల్లలు చెవి, ముక్కు, గొంతు హాస్పిటల్ వైద్యుల బృందం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు రవికుమార్, సాయి స్వరూప 500 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మల్లేశ్వరి మాట్లాడుతూ విద్యార్థుల పట్ల సేవాగుణంతో వైద్య సేవలు అందించి మందులు అందజేయడం గొప్ప విషయం అన్నారు. సందర్భంగా వైద్యులకు పాఠశాల హెచ్ఎం మల్లేశ్వరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శృతి, రమేష్ డయాగ్నస్టిక్స్ అధినేత రమేష్, ఎంఈఓ పురుషోత్తమ రావు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: ఎంపీపీ స్కూల్ పీర్ల చావిడి వద్ద రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య భారత జాతీయ జెండా రూపశిల్పి, భారత స్వాతంత్ర్య యోధుడు, గాంధేయ వాది తెలుగుజాతి ముద్దుబిడ్డ పింగళి వెంకయ్య జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో 35 మంది పిల్లలకు సుమారు ఎనిమిది వేల రూపాయలు నోట్ బుక్స్, పెన్నులు పెన్సిల్లు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, రోటీరియన్స్ మోటుపల్లి అంకయ్య, చల్లగుండ్ల శ్రీనివాసరావు, సీనియర్ రోటేరియన్ మురకొండ ఈశ్వర ప్రసాద్, రాంబాబు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా చదివితేనే మంచి ఫలితాలు



పొదిలి, మేజర్‌న్యూస్: విద్యార్థులు చిన్నప్పటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదువుకుంటే మంచి ఫలితాలు సాధించుకోవచ్చని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ కరీమున్ బీబీ ఆధ్వర్యంలో ప్రణాళిక బద్దంగా చదవడం ఎలా అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్లానింగ్, ప్రిపరేషన్, ప్రాక్టీస్, ప్రజెంటేషన్ అనే అంశాలను క్షుణ్ణంగా పాటించాలన్నారు. చదువుతోపాటు తమకు ఇష్టమున్న ఆటల్లోనూ రాణించాలని కోరారు. చదువుపై ధ్యాస, ఏకాగ్రత ఉన్నప్పుడే మీ లక్ష్యాలను సులువుగా చేరుకోవచ్చని చెప్పారు. పదో తరగతిలో అత్యున్నత మార్కులు సాధించేందుకు అవసరమైన టెక్నిక్స్ వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ కరీమున్ బీబీ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో మెలగాలన్నారు. సినిమాలు, టీవీలు, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని, ఉపాధ్యాయుల సూచనలు, సలహాలను పాటించాలని కోరారు. పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి పాపారాయుడు మాట్లాడుతూ రోజుకు ఎనిమిది గంటలు కష్టపడి చదివిన మంచి ఫలితాలను పొందవచ్చు అన్నారు. మన ఏకాగ్రత చదువుపైనే ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామయ్య, బి.వెంకటేశ్వరరెడ్డి, కోటయ్య, రంగనాయకులు, రమణయ్య, జాఫర్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## బాలికల రక్షణ కోసంమే శక్తి యాప్



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం కల్పించబడుతున్న మహిళా చట్టాల గురించి మహిళలకు, విద్యార్థులు అవగాహన కలిగివుండలని శక్తి టీం ఇంచార్జి, చీరాల ఎస్సై సుబ్బారావు అన్నారు. మండలంలోని కడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు కుర్రా రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శక్తి యాప్ టీం సభ్యులు పాల్గొని విద్యార్థినిలకు శక్తియాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సుబ్బారావు బాలికలకు చట్టాల గురించి, శక్తి యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. అలాగే వారి ఫోన్‌లలో శక్తి యాప్‌లను డౌన్ లోడ్ చేయించడం, సోషల్ మీడియా, సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి, చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సై రమేష్, పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు సిఐ అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు వేటపాలెం ఎస్సై జనార్దన్ వేటపాలెంలో గల వందేళ్ల చరిత్ర కల్గిన సారస్వతనికేతనం గ్రందాలయంకు రౌడీ షీటర్స్‌ను పిలిపించి లైబ్రరీ చరిత్ర, పుస్తకాలు లైబ్రరీ మహాత్మాగాంధీ వదిలి వెళ్లిన చేతికర్రను వారికి చూపించారు. రౌడీ షీటర్స్ తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని వారి పిల్లలను ఇటు వంటి లైబ్రరీ లోని విలువైన సమాచారం ఉన్న పుస్తకాలు ఉపయోగించుకొని మంచి ఉద్యోగాలు వచ్చేలా మార్పు తీసుకురాలని సూచించారు. మీలో మార్పు సత్ ప్రవర్తనకు అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయని వారికీ తెలిపారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టకరం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లిపాలు తాగిస్తే బిడ్డకు ఎంతో శ్రేష్టకరమని జరుగుమల్లి సెక్టార్ సూపర్వైజర్ పి.భారతి పేర్కొన్నారు శనివారం సెక్టార్ పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు చేపట్టారు ఈ సందర్భంగా ఆమె తల్లులతో మాట్లాడుతూ తల్లిపాలు వల్ల పోషక విలువలు ఉన్నాయని మరోసారి గుర్తు చేశారు. అంగన్వాడి కార్యకర్తలు ఈ.శ్రీలక్ష్మి, బి.సుజాత పాల్గొన్నారు.

## ఫ్యాప్టో ధర్నాలో ఎపిటిఎఫ్ నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫ్యాప్టో అధ్వర్యంలో శనివారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు,ఎపిటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 12వ పిఆర్‌సి కమిటీ నియమించాలని 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలని సిపియస్ రద్దుచేయాలని తమ న్యాయపరమైన డిమాండ్లను పరిశీలించి పరిష్కరించాలని కోరుతూ నిర్వహించిన ధర్నాలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, బి.శ్రీనివాసులు, అహ్మద్, లక్ష్మణ్ కుమార్, జి.రవీంద్ర, శ్రీహరి, రవీంద్రనాథ్, ఖాజారంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## వీరతేజకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం



పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు గుత్తికొండ కళ్యాణ్ కుమారుడు తేజ ఢిల్లీలో ఐఐటి కోర్సు పూర్తి చేసుకుని డిగ్రీ పట్టా పొందిన సందర్భంగా శనివారం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో వీరతేజ ఉన్నతమైన స్థితిలో నిలిచి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

సూర్య www.suryaa.com













అన్నదాత ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షం

సాగుకు సాయం, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తాం

వ్యవసాయ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తాం

చంద్రన్న ఉన్నంత వరకు రైతన్నలకు కష్టం రానివ్వను

'సూపర్ సిక్స్' ప్రజలు, రైతులకు కొండంత భరోసా

తూర్పువీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' పథకం ప్రారంభం

రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి

# కూటమి పాలనలో 'రైతేరారాజు'

దర్శి, మేజర్‌న్యూస్ : చంద్రన్న ఉన్నంత వరకు రైతులకు భరోసా కల్పిస్తాం, ఇది మంచి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం కింద రైతులకు నగదు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మండలంలోని వీరాయపాలెం గ్రామంలోని ప్రారంభించారు. పొలాల్లోనే రైతులతో ముఖాముఖి చేపట్టారు. 46.85 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.3,174 కోట్లు నగదును జమ చేశారు. జిల్లాలో 2,68,165 రైతులకు రూ.122.74 కోట్లు, దర్శి నియోజకవర్గంలోని 42,871 మంది రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.29.06 కోట్ల నగదును పంపిణీ చేశామంటూ రైతులైన సుబ్బరత్తమ్మ, పేరయ్యలకు చెక్కు రూపంలో నగదును ముఖ్యమంత్రి అందజేశారు. దర్శి మండలంలో 10,987 మంది రైతులకు రూ.7.69 కోట్లు, తూర్పువీరాయపాలెంలో 476 మంది రైతులకు రూ.7.20 కోట్లు నగదు ఇచ్చామన్నారు. ఉదయం 11:30 గంటలకు రైతుల వద్దకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి దాదాపు రెండు గంటలపాటు రైతులతో మండుటెండలోనే గడిపారు. వారణాసిలో పిఎం కిసాన్ నగదు పంపిణీ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ హాజరు కాగా, ఆ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి నులక మంచాలపైనే కూర్చుని ముఖ్యమంత్రి తిలకించారు. వ్యవసాయ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లో ఏ పంటకు డిమాండ్ ఉంది, ఏ పంట ఎక్కడ వేస్తే మంచి దిగుబడులు వస్తాయి, అనుకూలమైన ప్రాంతం, ఏ పంట వేయాలనే అంశాలన్నీ సాంకేతికత ద్వారా మీతో వ్యవసాయం చేయిస్తానన్నారు. ప్రకృతి సేద్యంతో వచ్చే ఆహార ఉత్పత్తులన్ని వందేళ్ళ ఆయుష్షునిస్తుంది, దానికి నేను గ్యారెంటీ అంటూ రైతులకు భరోసా కల్పించారు.







రైతులు క్షేమంగా ఉండాలి, వారు పండించిన పంటలకు మంచి గిట్టుబాటు ధరలు రావాలని ఆకాంక్షించారు.

## 'అన్నదాత సుఖీభవ' నాకెంత మేలు చేసింది: అనూష, మహిళా రైతు, శంకరాపురం

నాకు మూడు ఎకరాల భూమి ఉంటే అందులో బొప్పాయి తోట వేశాను. ఎలాంటి పురుగుమందులు వాడకుండానే సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్నాను సార్. దర్శిలో స్టాల్ కూడా ఏర్పాటు చేశాను. చాలామంది రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాను. ఇప్పుడు అన్నదాత సుఖీభవ నగదు వచ్చింది. పంటల పెట్టుబడికి నాకెంతో ప్రయోజనం కలుగుతుంది.



ముఖ్యమంత్రి: మీలాంటి రైతుల కోసమే అన్నదాత సుఖీభవ నగదు పంపిణీ చేస్తున్నాం. ప్రస్తుతం ఏ పథకాలు మీ ఇంట్లో వారికి వస్తున్నాయి, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఎన్టీఆర్ పెన్షన్ వస్తుందా అని ప్రశ్నించారు. అవన్నీ వచ్చాయని చెప్పడంతో సూపర్ సిక్స్ పథకాలన్నీ పేదల సంక్షేమం కొరకేనని, సమర్థంగా అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు.


## నిరుద్యోగులకు స్థిరమైన ఉపాధికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు: అనిల్‌కుమార్ రైతు, తాళ్లూరు

నేను డిగ్రీ చదువుకున్నాను. ఉద్యోగం దొరకకపోవడంతో మూడు ఎకరాల్లో కోళ్ల ఫారం ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నాను. నాలాగే ఎంతోమంది చదువుకున్న నిరుద్యోగులున్నారు. అలాంటి వారికి ఉపాధి అవకాశాలు ఏమైనా కల్పిస్తారా. మా గ్రామంలో చెరువు ఉంది, రహదారుల్లేక ఇబ్బందులు పడుతున్నాం.

ముఖ్యమంత్రి: మీలాంటి యువతకు ఇంటి వద్దనే ఉండి ఉద్యోగం చేసుకునే అవకాశాలు కల్పిస్తు న్నాం. ఇంటి వద్దనే వర్క్ ఫర్ హెూం విధానం వచ్చేసింది. పౌల్ట్రీలు, మేకలు, గొర్రెలు, గేదెలు వంటి యూనిట్ల స్థాపనతో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇంటికి ఒకరిని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను చేయడం, ఒక కుటుంబానికి ఒక ఎంఎస్ఎంఈ పెట్టాలనే యాచనలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రతన్ టాటా ఇన్నోవేషన్ ప్రొడక్ట్ ఏపిలో ప్రవేశపెడుతున్నామన్నారు. తద్వారా యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. ఆ గ్రామాలను అనుసంధానిస్తూ రహదారులు నిర్మించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.



## వ్యవసాయం సులువుగా ఉండేలా యంత్రాలు ఇప్పించండి: అచ్చిరెడ్డి, రైతు, గట్టుపాలెం



ముఖ్యమంత్రి : జవాబుదారీతనంతో పాలన సాగిస్తున్నాం. వాట్సాప్ గవర్నమెంట్ ఏర్పాటు చేసాం, ఆగస్టు 15 నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. మీరు ఇంట్లోనే ఉండి ఏ పని కావాలో ఫోన్‌లో క్లిక్ చేస్తే, తద్వారా ప్రభుత్వ సేవలు అన్ని పొందవచ్చు. మీ పొలాలలో పంటకు తెగులు వస్తే ఒక్క కాల్ చేయండి. డ్రోన్ ద్వారా మీకు పురుగుమందులు పిచికారి చేయిస్తాం. అన్ని సేవలు వాట్సాప్ ద్వారానే మీరు పొందొచ్చు. ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్, మోటార్లు, తదితర యంత్రాలు, డ్రోన్లు తెప్పిస్తున్నాము. బిందు సేద్యం తొలిసారిగా ఏపిలో నేనే ప్రవేశపెట్టాను. రైతులకు ఎంతో మేలు జరుగుతోంది. రైతుల ప్రయోజనం కోసం మరింతగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యంత్రాలను అందుబాటులోకి తెస్తాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, 20 సూత్రాల చైర్మన్ లంకా దినకర్‌బాబు, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల, బిఎన్, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, వివిధ శాఖల రాష్ట్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దర్శి అభివృద్ధి బాధ్యత నాది..
# ప్రజల అభివృద్ధి బాధ్యత మీది

గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి గాలికొదిలేసిన ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తా

తూర్పువీరాయపాలెం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్‌ను ఆదేశించిన సీఎం చంద్రబాబు

దర్శి ప్రాంత అభివృద్ధికి సీఎం చంద్రబాబు అనుకూలత

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విన్నపాలకు స్పందించిన సీఎం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మండలం తూర్పువీరాయపాలెం గ్రామానికి శనివారం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శి అభివృద్ధికి అనుకూలత వ్యక్తం చేశారు. ముఖ్యంగా గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ తిరిగి ప్రారంభించేందుకు హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యంగా వదిలేసిందని, తిరిగి పనులు ప్రారంభించాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సీఎం చంద్రబాబును కోరారు. వెంటనే ప్రారంభిద్దావని హామీ ఇచ్చారు. అదే విధంగా దొనకొండ పారిశ్రామిక కారిడార్, కోల్డ్‌స్టోరేజ్ నిర్మాణం, వలసలను నివారించేందుకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా సాంకేతిక విద్య, పారిశ్రామిక అభివృద్ధి, గ్రామీణ రోడ్ల అభివృద్ధి, ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మాణం, వెంకటాచలం పల్లి టు దొనకొండ డబుల్ రోడ్డు నిర్మాణం, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడం తదితర నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించాలని కోరారు. వీటన్నింటిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.



ముఖ్యంగా తూర్పువీరాయపాలెంలో అంతర్గత రోడ్లు, డ్రైన్లు పనులు తదితర అభివృద్ధి పనులు చేపట్టాల్సిందిగా కోరగా వెంటనే కలెక్టర్ తమీమ్ అన్సారియాను అసంపూర్తి అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని రోడ్లు, డ్రైన్లు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఆ గ్రామంలో పేదలైన అర్హులకు దాదాపు 90 మందికి ఇళ్లపట్టాలను మంజూరు చేయాలనే విన్నపం మేరకు వెంటనే అధికారులను ఆదేశించారు. ఇలా నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లేందుకు శనివారం జరిగిన దర్శి సీఎం పర్యటన ఎంతో మేలు చేసిందని డాక్టర్ లక్ష్మీ తెలియజేశారు. వెలుగొండ ప్రాజెక్టు వచ్చే రెండేళ్లలో పూర్తి చేస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ వెలుగొండ ప్రాజెక్టుతో దొనకొండ, కురిచేడు వంటి వెనుకబడిన ప్రాంతాలకు వరంగా డాక్టర్ లక్ష్మి చెప్పారు. కరువు కోరల్లో ఉన్న దొనకొండకు వెలుగొండ వెలుగులు నింపుతుందని, తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, సీఎం దర్శి సభలో వెలుగొండ ప్రాజెక్టుపై ప్రకటన చేయడం ఆనందించదగ్గ విషమని తెలిపారు. దర్శి అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటానని, ప్రజలు ప్రజల అభివృద్ధి మీ బాధ్యత అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మన మంచి ప్రభుత్వంలో ప్రజలకు మంచి చేయడమే మన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా మరొకసారి డాక్టర్ లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌లు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం చంద్రబాబు పర్యటన సక్సెస్





**మొదటి పేజీ తరువాయి** కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం రైతు రచ్చబండ, హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లు, భోజన ఏర్పాట్లు, తదితర పనులలో నిమగ్నమై ఆయన పర్యటన ఆద్యంతం ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించిన క్యాడర్‌కు, ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, విద్యుత్తు, ఉద్యానవన, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్య, ఇంజనీరింగ్ అధికారులకు, వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అన్నదాత సుఖీభవ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించారని 'వెరీ గుడ్' 'గుడ్ వర్క్' బాగా కష్టపడ్డారంటూ సీఎం చంద్రబాబు డాక్టర్ లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌లను అభినందించారు. ఉదయం 11 గంటలకు హెలీప్యాడ్ వద్దకు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఏపి టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఏపిఎస్ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, అన్ని మండల పార్టీల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు పెద్ద ఎత్తున సీఎం చంద్రబాబుకు హెలిప్యాడ్ వద్ద సాదర స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు పర్యటనలో పాల్గొన్న అశేష ప్రజానీకానికి మరొక్కసారి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్‌సాగర్ కృతజ్ఞతలు తెలియజేశారు.



















## అన్నదాతల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత ఏఎంసి చైర్మన్‌లదే

సీఎం చంద్రబాబును సన్మానించిన ఏఎంసి చైర్మన్ దంపతులు

ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావులను అభినందించిన చంద్రబాబు



దర్శి, మేజర్‌న్యూస్: అన్నదాతల ఆశలకు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అభినందించారు. దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, సీనియర్ నాయకులు కడియాల రమేష్‌లు చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవానికి విచ్చేసిన సీఎంకు హెలిప్యాడ్ ప్రాంగణం వద్ద జ్ఞాపికను దర్శి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు అందజేశారు.

# పండుగలా.. అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం



రేపల్లె మేజర్‌న్యూస్: దేశంలో అత్యధిక మందికి ఉపాధి అవకాశాలు కల్పించే రంగం వ్యవసాయ రంగం అని జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం అన్నదాత సుఖీభవ పథకాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పండించి, ప్రజలు కడుపు నింపే అన్నదాతలను ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న అనేకమంది రైతులకు పంటసాయం అందించటమే ఈ పథకం ఉద్దేశం అన్నారు. నియోజకవర్గంలో 208,000 మంది రైతులకు 15 కోట్ల రూపాయలు ఈ పథకం ద్వారా అందుతుందన్నారు. రైతులకు పంటసాయం అందించడంతోపాటు, సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, మెరుగైన నీటిపారుదల సౌకర్యాలు ఏర్పాటు చేయడం, లాంటి మౌలిక వసతులు కల్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు కృషిని అభినందించారు. బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అని సూపర్ సిక్స్ హామీలలో నెరవేర్చమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామలక్ష్మి, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్రకార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు మత్తి భాస్కరరావు కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, రేపల్లె, కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ మత్తి అనురాధ భాస్కరరావు, ఒగిబోయిన వెంకట్‌యాదవ్, తెలుగు దేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏడాది పాలనలో అభివృద్ధి శూన్యం

### కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఇంచార్జి గంటా అంజిబాబు ధ్వజం


బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఏడాది పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి – సంక్షేమం శూన్యంగా మారిందని కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఇంచార్జి గంటా అంజిబాబు ధ్వజమెత్తారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో రోజు రోజుకి అభివృద్ధి కుంటు పడుతూ ఉందని నియోజవర్గ ప్రజా ప్రతి నిధులు,అధికారులు తక్షణమే స్పందించి అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. బాపట్ల మెడికల్ కాలేజ్ ఏ విధంగా అభివృద్ధి చేయకుండా దాన్ని అనాధలాగా వదిలేయటం దుర్మార్గం, అదేవిధంగా డియంపల్లి వద్ద కళ్యాణ మండపం ఏ విధంగా అభివృద్ధి చేయడం లేదు, బాపట్ల టూరిజం అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అన్ని ప్రభుత్వాల మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజ్, జోగి సురేష్, దోనేపూడి రవిబాబు, శీలం సాగర్, మాజీ కౌన్సిలర్ బక్క రోశయ్య, చింతా బాబురావు, మేడిబోయిన గిరిరెడ్డి పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై మహిళలకు అవగాహన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పీ.తక్కెళ్ళపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం సార్డ్స్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలుగు ఇక్కట్లపై సోషల్ వర్కర్ ఎన్.బాలకాశమ్మ ఈ సందర్భంగా వివరించారు. బాలలకు ఉన్న హక్కులు చట్టాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. బాల్య వివాహం చేసినవారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధింపబడునని బాల కాశమ్మ పేర్కొన్నారు. బాల్య వివాహంలో పాల్గొన్న వారికి 50వేల రూపాయలు వరకు జరిమానా విధించబడునని ఆమె హెచ్చరించారు. బాల్య వివాహాలు ఇటువంటి పరిస్థితుల్లో చేయవద్దని ఆమె తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## కోదండ సీతారామ విగ్రహ ప్రతిష్ఠలో కదిరి పార్ధసారథి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం పామూరు మండలంలో పాబోలువారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండసీతారామస్వామి దేవస్థానం విగ్రహప్రతిష్ఠ పూజల్లో కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారథి పాల్గొని యాగశాలలో విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు పార్ధసారథికి తీర్థప్రసాదాలు అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్ధసారథి, మాజీ ఎంపిపి ఆవుల నాగేశ్వరరావు, రమేష్, స్థానికులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: డెంగ్యూ, మలేరియా చికెన్ గునియా, విష జ్వరాలు నివారణకు దోమల కాటు నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడం, చుట్టుపక్కల నిల్వ ఉన్న నీటిని తొలగించడం, పరిసరాలను శుభ్రంగా వుంచటం, లక్షణాలను గమనించిన వెంటనే వైద్య సహాయం పొందడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ పి.సాయి శ్రీ చరణ్ అన్నారు. మండలంలోని పెదగంజాం పంచాయతీ కోడూరి వారి పాలెం నుందు చిన్నగంజాం పిహెచ్సి వైద్యులు డాక్టర్ పి.సాయి శ్రీ చరణ్ ఆధ్వర్యంలో సీజనల్ వైదులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# రాయల్ ఓక్ ఫర్నీచర్ స్టోర్ ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులో సుజాత నగర్, పద్మ టవర్స్ ప్రక్కన నూతనంగా నెలకొల్పిన రాయల్ ఓక్ ఫర్నీచర్ స్టోర్‌ను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. భారతదేశంలోని పేరొందిన ఫర్నీచర్ బ్రాండు రాయల్ ఓక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ విస్తరణలో భాగంగా నేడు ఒంగోలు పట్టణంలో 19వ స్టోర్‌ను ప్రారంభించినట్లు నిర్వహకులు తెలిపారు. ముందుగా నిర్వాహకులు దామచర్లకు సాదర స్వాగతం పలికారు. మరో అతిధులుగా రాయల్ ఓక్ ఇన్ కార్పోరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ వుజయ్ సుబ్రహ్మణ్యం, మేనేజింగ్ డైరక్టర్ మదన్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. రాయల్ ఓక్ నుండి ఫ్రాంచైజ్ హెడ్‌కిరణ్ చబారియా, విఎం, ఎన్ఎస్‌వో హెడ్ తమ్మయ్య కొటేరా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల హెడ్ కె.పి.వినోద్,ఫ్రాంచైజ్ యజమానులు నాని, మోనికాలు పాల్గొన్నారు. లివింగ్ రూమ్, బెడ్ రూమ్, డైనింగ్‌హాల్, ఆఫీసు, అవుట్ డోర్ మొదలైన వాటికి అవసరమైన విస్తృత శ్రేణి ఫర్నీచర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విజయ్ సుబ్రహ్మణ్యం రాయల్ ఓక్ చైర్మన్ మాట్లాడుతూ మా ఫ్రాంచైజ్ పార్టనర్ నానితో కలసి ఒంగోలులో స్టోర్ ప్రమ్భిం చటం మాకు అత్యంత సంతోషంగాను గర్వంగాను ఉందన్నారు.ఇది రాష్ట్రంలో మావిస్తరణను బలో పేతం చేస్తుందని, అత్యున్నత నాణ్యమైన ఫర్నీచర్ ను అందిస్తుందని అన్నారు. ఈ స్టోర్ సువిశాలంగా ప్రత్యేకమైన కంట్రీ కలెక్షన్స్ తోపాటు, అమెరికా, ఇటలీ, మలేషియా వంటి దేశాల నుండి దిగుమతి చేసుకున్న అద్భుతమైన ఫర్నీచర్ను అందుబాటులో ఉంచిందన్నారు.

# అన్నవరంలో కంది పైరును ధ్వంసం చేశారని కేసు దుర్మార్గం

**వైసీపీ నాయకులు దొంగ అగ్రిమెంట్లు సృష్టించారు**

**నిజాలను బయటికి తీసుకువస్తాం**

**టిడిపి జిల్లాప్రధానకార్యదర్శి ఎర్రంరెడ్డి**




పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని అన్నవరం గ్రామంలో వైసీపీ రైతుల కంది పైరును ధ్వంసం చేశారని టిడిపి నాయకులపై కేసు పెట్టడం అత్యంత దుర్మార్గమని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలో దొంగ అగ్రిమెంట్లు సృష్టించి, తాసిల్దారును బెదిరించి వైసీపీ నాయకుల పేర్లపై ఎక్కించుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో తాసిల్దార్, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయాలలో వైసీపీ నాయకులు చేసిన చిల్లర రాజకీయాలు అందరికీ తెలుసు అన్నారు. దీనివల్ల ఏమి కాదని నిజాలను బయట పెడతామని చెప్పారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వచ్చి సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తారని చెప్పారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు,అన్నవరం సర్పంచ్ పులి వెంకటేశ్వర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మండల యువ నాయకుడు దోర్నాల అంజిరెడ్డి,యువ నాయకులు కట్ట బ్రహ్మారెడ్డి, మహిళా నాయకులు షేక్ మెహరున్నిసా బేగం, వెంకట్రావు, అన్నవరం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వెయ్యి మంది పేదలకు దుప్పట్లు పంపిణీ


**మారం చినపేరిరెడ్డికి ఘన నివాళులు**

**వృద్ధాశ్రమానికి రూ.25 వేలు సాయం**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో మాజీ ఏఎంసీ చైర్మన్ (హ్యాట్రిక్) డాక్టర్ మారం వెంకారెడ్డి తండ్రి స్వర్గీయ మారం చినపేరిరెడ్డి 26వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఆయన తనయుడు మాజీ ఏఎంసి చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి జవహర్, ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మారం వెంకారెడ్డి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు మారం వెంకారెడ్డి ఫౌండేషన్ ద్వారా సుమారు 1000 మందికి పైగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. స్థానిక గాంధీ నగరంలోని ఏర్పాటుచేసిన వృద్ధాశ్రమానికి తన వంతు సహాయంగా రూ.25వేలు నగదును వృద్ధాశ్రమ అభివృద్ధి కొరకై ఆశ్రమ కన్వీనర్ భాషాకు అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా మారం వెంకా రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు లో ఇటువంటి మరెన్నో సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు సహాయం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారం వెంకటసుబ్బారెడ్డి, పోకూరి రామకృష్ణారెడ్డి, నుసుమ్ అశోక్ రెడ్డి, పేరం శ్రీనివాసరావు, భాష, చింత క్రింది అశోక్, గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మేడగం బ్రహ్మారెడ్డి, మేడగం బాల కృష్ణారెడ్డి, దండు మధుసూదన్ రెడ్డి, బడే దశరథ రామిరెడ్డి, పల్లెపు బాలయ్య, కడవ రామకృష్ణ, మారం శివరామకృష్ణారెడ్డి, బడే కృష్ణారెడ్డి, కోటా రాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వం ధరల స్థిరీకరణ కోసం 3 వేల కోట్లు కేటాయిస్తామని రైతులను జగన్ రెడ్డి మోసం చేస్తే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రారంభించారు. నియోజకవర్గంలోని 37 వేల మందికి పైగా రైతులకు నేడు మొదటి విడత పెట్టుబడి సాయం కింద దాదాపు 26 కోట్ల రూపాయలతో ప్రతి రైతుకు మొదటి విడతగా రూ.7వేల రూపాయలు వారి ఖాతాలోకి జమ చేయడం జరిగిందన్నారు. మొత్తం మూడు విడతల్లో రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సహాయం కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ నేడు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించడం జరిగిందని, ఆగస్టు 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు తిరిగేందుకు ఉచిత బస్సు ప్రయాణం సీఎం చంద్రబాబు కల్పించబోతున్నారని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని ప్రారంభించబోతున్నారన్నారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వంపై వైసిపి అనవసరంగా బురద చల్లుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమలో గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్లు బైలడుగు బాలయ్య, పూనూరు భూపాల్ రెడ్డి, జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు, బీజేపీ ఇంచార్జ్ జేవి నారాయణ, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, గిద్దలూరు సొసైటీ బ్యాంకు చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, బిజ్జం రవీంద్రా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించిన నక్కా

కొల్లూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకాన్ని వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు శనివారం ప్రారంభించారు. మండల కేంద్రమైన కొల్లూరు ది ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ నందు జరిగినది,ఈ సందర్భంగా కొల్లూరు మండల వ్యవసాయ శాఖ అధికారి నరేంద్రబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రతి రైతుకు ఈరోజు నుండి 7 వేలు రూ రైతు ఖాతాలో అందరికీ పడ్డాయని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పీఎం కిసాన్ పథకం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ ద్వారా ఏటా రైతు కు20 వేలు సాయం అందేలా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చిందని ఆయన అన్నారు ఏడాదికి కేంద్రం 6 వేలు రాష్ట్రం 14 వేలు మొత్తం 20 వేలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు వేమూరు నియోజకవర్గంలో ఐదు మండలాల్లో 27,965 మందికి 18.9 5 కోట్లు విడుదల చేసేమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కొల్లూరు మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, వంగసామిరెడ్డి, కొల్లూరు మండల తహసిల్దార్ బి వెంకటేశ్వర్లు ఎంపీడీవో కే నరసింహారావు వేమూరు మార్కెట్ యార్డు చైర్మన్ జి.పూర్ణ కుమారి వేమూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె దేవరాజ్ కొల్లూరు మండల వ్యవసాయ అధికారి వి నరేంద్రబాబు కే శ్రీనివాసరావు , వేమూరు ఏవో ప్రేమ సాగర్, కొల్లూరు మండలంలోని కూటమి ప్రభుత్వం నాయకులు, రైతులు,వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి ఖరారు

### - సోమవారం ప్రమాణస్వీకారం

అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రెండు సంవత్సరాల కాలపరిమితితో ఈ కమిటీ నియామకం జరిగింది. దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి అందిన ఉత్తర్వులు మేరకు గుంజి శ్రీనివాసరావు, మంగమూరి సురేస్, దాసరి రామాంజ నేయులు, రుద్రు ఆదిలక్ష్మి, కొడిమల కోటేశ్వరమ్మ, చీమల దిన్నె వెంకటరమణ, కస్తూరి లక్ష్మి ప్రసూన, బత్తుల సరిత, అద్దంకి ఆదిలక్ష్మి, ఎక్స్అఫీషియో సభ్యులుగా అర్చకులు భాగవతుల నరసింహాచార్యులు నియమితుల య్యారు. సోమవారం పాలకమండలి ప్రమాణస్వీకారం ఉంటుందని గుంజి శ్రీనివాసరావు వెల్లడించారు. ఆమేరకు శనివారం ఆలయం వద్దకు వచ్చిన సభ్యులు కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాసరావు, అర్చకుల సమక్షంలో ఏర్పాట్లు పరిశీలించారు.

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం



కనిగిరి, మేజర్‌న్యూస్: అన్నదాతకు అండగా రైతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు వారి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభోత్సవం వీక్షణ ఏఎంసీ కార్యాలయం ప్రాగణంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల జీవితాల్లో ఆనందం నింపేందుకు అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ పథకాలను దర్శిలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభిం చారని తెలిపారు. మొదటి విడతగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 7 వేలు నగదు రైతుల ఖాతాల్లో జమచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, టీడిపి సీనియర్ నాయకులు గాయం తిరుపతిరెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పామూరు, సీఎస్ పురం సింగిల్ విండో అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, సిహెచ్ వెంకటరెడ్డి, టీడిపి మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, వేమూరి రామయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు, ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నాయకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు పాపాయిపాలెం గ్రామంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాన్ని లాంఛనంగా చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పంట పెట్టుబడి సాయంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని పీఎం కిసాన్ పథకం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి ఏటా 20 వేలు ఆర్థిక సాయంఅందనుందని చెప్పారు. మొదటి విడతగా పీఎం కిసాన్ కింద రూ.2 వేలు, అన్నదాత కింద రూ.5వేలు మొత్తం రూ.7వేలు చొప్పున చీరాల నియోజకవర్గంలో మొత్తం 7368 రైతులకు 4.59 కోట్లను అందజేయడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని 46.86 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,174.43 కోట్లు జమ చేయడం జరిగింది. రాష్ట్రంలో వ్యవసాయాన్ని నమ్ముకొని ఉన్న ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, ఎమ్మార్వో గోపిక్రిష్ణ, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ అమలు చేస్తున్నాం: ఎమ్మెల్యే కందుల



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం మండలంలోని నికరంపల్లి గ్రామం, భూపతి పల్లి గ్రామాలలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి పాలకులు ఎన్నికల ముందు 2000 పెన్షన్‌ని 3000 పెన్షన్ చేస్తామని చెప్పి ఎన్నికల అనంతరం మూడువేల రూపాయలు చేయడానికి నాలుగున్నర సంవత్సరాలు సమయం పట్టిందని కానీ ఇప్పటి మా ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ఎన్నికల అనంతరం తొలి నెల లోనే 4000 రూపాయల పెన్షన్ను పెంచామని అదేవిధంగా వికలాంగులకు 6000 రూపాయలు సంపూర్ణ వికలాంగులకు 15 వేల రూపాయలు తల సేమియా, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు శాసనసభ్యులు వారితో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్, తెలుగుదేశం నాయకులు రైతు సోదరులు మహిళలు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీ ధరలకే మద్యం వినియోగించాలి: శ్రీరామ్ ప్రసాద్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలకే మద్యం వినియోగించాలి అని నగరం ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీరామ్ ప్రసాద్ అన్నారు. శనివారం మండలం లోని వివిధ మద్యం షాపులలో తనిఖీలు నిర్వహించి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. మద్యం షాపుల తనిఖీల్లో ఎలాంటి ఉల్లంఘన జరగలేదని ఆయన తెలిపారు. మద్యం బాటిల్ లను, రికార్డులను పరిసశిలించారు. అదే విధంగా 99 రూపాయిల బాటిల్ అమ్మేటప్పుడు 1 రూపాయి తిరిగి ఇచ్చిన తర్వాత మాత్రమే 100 రూపాయిల తీసుకొనవలెను అని అన్నారు. బాటిల్ పై ఉన్న కి ఒక్క రూపాయి ఎక్కువగా అమ్మిన అది చట్టరీత్యా నేరమాని వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అయన సిబ్బందిని హేచ్చరించారు. ఎమ్మార్పీ ఉల్లం ఘన జరుగుతుంది సమాచారం తెలిసిన యెడల వారు కంట్రోల్ రూమ్ నెం. 14405 కి కానీ స్థానిక నగరం ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నెం., 9490455599 కి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయాని అయన తెలిపారు. ఈ తనిఖీలలో ఎక్సైంజ్ అధికారులు పాల్గొన్నారు.




## కిశోరి వికాసం బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది

బల్లికురవ, మేజర్‌న్యూస్: కిశోర వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా ఆమె వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూతనిద్దామని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సంతమాగులూరు సిడిపిఓ డి.సుధా అన్నారు. శనివారం బల్లికురవ మండలం కొప్పెరపాడు గ్రామంలో జడ్పీ హైస్కూల్ నందు కిషోర వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11 నుంచి 18 సంవత్సరాల వయసు గల బాలబాలికలను వేరువేరు సమూహాలుగా ఏర్పరచడం జరిగింది. పాఠశాలలో మొదటిసారిగా ఏర్పరచిన కిషోర వికాస కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలను, లక్ష్యాలను పిల్లలకి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హైస్కూల్ హెడ్మాస్టర్, మహిళా పోలీసు జ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయనిర్మల అంగన్వాడీ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, రోజా, చిన్నమ్మాయి, మల్లేశ్వరి, ఏఎన్ఎం వీరా కుమారి, పంచాయతీ సెక్రెటరీ, ఆశ కార్యకర్తలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా అన్నివర్గాల సంక్షేమాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు మండల సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఇటీవల నూతనంగా మంజూరైన స్పౌజ్ పింఛన్లు లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమపాలనలో అన్నిరంగాలను అభివృద్ధి చేసి అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేసి ప్రజల ఆర్థికసంక్షేమ అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు అదేవిధంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతిహామీని అమలుచేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక కృషితో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయించి ఆదర్శంగా ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి, కత్తులపల్లె వెంకటరెడ్డి, రాజశేఖర్, సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్దిదారులు పాల్గొన్నారు.






## సంక్షోభంలోనూ ఆగని సంక్షేమం

### ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలు అమలు

### 9వ డివిజన్‌లో పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వంలో అన్నీ వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. శనివారం నగరంలోని 9వ డివిజన్ కొప్పోలు యూనియన్ బ్యాంక్ వద్ద ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దామచర్ల మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తుఛా తప్పకుండా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక సంక్షోభంలో కూడా సంక్షేమం ఆగలేదని అన్నారు. ఏడాది కూటమి పాలనలో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, డివిజన్ నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.




# అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

**'అన్నదాత సుఖీభవ' పథకంతో రైతులకు ఆర్థిక భరోసా**

**కొత్తపట్నం మండలంలో 4212 మంది లబ్ధిదారులకు రూ.2.94 కోట్లు మంజూరు**

**రైతులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల**

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఎన్నికల హామీలు భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద కొత్తపట్నం మండలంలో 4212 మంది రైతులకు 2 కోట్ల 94 లక్షల 84 వేలు మంజూరైనట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. శనివారం కొత్తపట్నం రైతుభరోసా కేంద్రం ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ పథకం అమలులో రైతులకు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ఏ.కిషోర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాల్లో నాలుగవది అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దర్శిలో లాంఛనంగా ప్రారంభిస్తున్నారు. పది లక్షల కోట్లు అప్పుల్లో ఉన్నప్పటికీ టిడిపి ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 46లక్షల 85వేల ఎనిమిది వందల ఎనిమిది మంది రైతులకు 2,340 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. గత వైసిపి, ప్రస్తుత టిడిపి ప్రభుత్వ పనితీరును ప్రజలే అర్థం చేసుకోవాలన్నారు. జిల్లాలో 2,65,000మంది రైతులకు 183కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమవుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమం దిశగా తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు నడుస్తుందన్నారు. ప్రైవేట్ స్కూలుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కుందాం 6 పంచాయతీలకు సిసి రోడ్లు వేయించామని ఈతముక్కలలో బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ప్రజలందరికీ మౌలిక వసతులు కల్పించాలని బాధ్యత మనపై ఉందన్నారు. కొత్తపట్నం నుండి పల్లెపాలెం బీచ్ వరకు సెంట్రల్ లైటింగ్ తో పాటు డబల్ రోడ్డు నిర్మాణము మోటు మాల కు రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డు వేయిస్తామన్నారు. మండ లాన్ని అభివృద్ధి పథంలో తీసుకుని వెళ్తామన్నారు. రెవిన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటి పరిష్కారాలు తీసుకో నెలరోజులు వ్యవధి ఇస్తున్నా మని తహసిల్దార్ ఉద్దేశించి మాట్లాడారు. ఈకార్య క్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య, తాసిల్దార్ కే.శాంతి, గేనం సుబ్బారావు, సర్పంచ్ మా కాని శ్రావణి, రామచంద్ర గౌడ్, బలగాని వెంకటేశ్వర్లు, పిన్ని దేవప్రసాద్, ద్వారబోకుల శ్రీనివాసరెడ్డి, కొత్తపట్నం టిడిపి అధ్యక్షులు సింగిరి శ్రీనివాసులు, లక్ష్మణ్ రెడ్డి, ఈఓఆర్ డి. వేణుగోపాలకృష్ణమూర్తి, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రైతే రాజు అనే సిద్ధాంతాన్ని నమ్మిన ఏకైక వ్యక్తి సీఎం చంద్రబాబు

### బాపట్ల మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: రైతే రాజు అనే సిద్ధంతాన్ని నమ్మిన ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని మొదటినుంచి వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం చెక్కులను ఎమ్మెల్యే రైతులకు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈరోజు నుండి అమలు చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట మేరకు రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ. 20వేలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు. మొదటి విడతగా కేంద్రం ఇచ్చిన రూ. 2వేల తోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేలు జత చేసి మొత్తం ఏడు వేలను రైతుల ఖాతాల్లో వేశామన్నారు. ఒక్క బాపట్ల నియోజకవర్గంలో 18,385 మంది రైతులకు 12.39 కోట్ల రూపాయలు ఈ పథకం కింద అందిస్తున్నామని తెలిపారు. అన్నదాతతోనే దేశ ప్రగతి సాధ్యమని నమ్మిన పార్టీ టీడీపీ అని గుర్తు చేశారు. అందుకే పార్టీ జెండాలోనే నాగలి గుర్తు ఉంటుందని గుర్తు చేశారు. 90శాతం సబ్సిడీతో రైతులకు డ్రిప్ అందిస్తున్నామని అదే విధంగా యంత్ర పరికరాలు సబ్సిడీతో ఇచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామి రెడ్డి, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఏపూరి భూపతి రావు, ఈస్ట్ బాపట్ల సొసైటీ చైర్మన్ తాత హరిచంద్ర ప్రసాద్, జమ్ములపాలెం సొసైటీ చైర్మన్ చెన్నుపాటి కిషోర్ బాబు, అధికారులు రైతులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం: దామచర్ల సత్య



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతు శ్రేయస్సు కోసమే టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర మరి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామం అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ ద్వారా మొదటి విడత పంపిణీ కార్యక్రమం ఆ గ్రామ టిడిపి నాయకుడు దాసరి వినోద్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని తొలుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లైవ్ ద్వారా అక్కడికి వచ్చిన ప్రజలకు చూపించారు. దర్శి నియోజకవర్గంలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ లైవ్ ద్వారా రైతులకు చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండేపి నియోజకవర్గానికి 33 వేల 600 మంది రైతులకు 25 కోట్ల రైతు ఖాతాలలో అన్నదాత సుఖీభవ 2025-26 మొదటి విడత పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బెల్లం సత్యం, సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ టిడిపి నాయకులు బ్రహ్మయ్య, వెంకట్రావు, నీటి సంఘం అధ్యక్షుడు సిహెచ్ సురేష్, సింగరాయకొండ వ్యవసాయ శాఖ ఏడిఏ విజయనిర్మల, కొండేపి నియోజకవర్గ ఆరు మండలాల ఏవోలు ఐ.కాశీ విశ్వనాథ్, డి.యుగంధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

# ప్రతి రైతు కుటుంబానికి రూ.20వేలు

### అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకం మొదటి విడత పంపిణీలో ఎమ్మెల్యే బియన్




చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలో అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ మొదటి విడత పంపిణీ కార్యక్రమం విడుదల వీక్షణ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బి. ఎన్.విజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హత కలిగిన రైతు కుటుంబానికి సంవత్సరానికి 20వేల రూపాయలు మూడు విడతలగా ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా అందుతాయని తెలియపరిచారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలైన చీమకుర్తి మండలంలో :8254 మంది రైతులకు 4.13 కోట్లు, నాగులుప్పలపాడు మండలంలో 7 463 మంది రైతులకు 3.73 కోట్లు, సంతనూతలపాడు మండలంలో 6445 ,మంది రైతులకు 3.2 కోట్లు మరియు మద్దిపాడు మండలానికి 4874 మంది రైతులకు 3.97కోట్ల మొదటి విడత నిధులు విడుదలయ్యాయని తెలిపారు. సంతనూతలపాడు నియోజకవర్గం లో 27036 మంది రైతులకు మొత్తం రూ.18.75కోట్లు నిధులు మంజూర య్యాయి. ఈ ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ పై బిందు సేద్యం , సబ్సిడీపై మేలైన విత్తనాలు , ప్రకృతి వ్యవసాయంను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య, ఎంపీడీవో కే రాఘవేంద్ర, చీమకుర్తి మండల వ్యవసాయ అధికారి డివి భాస్కర్, మద్దిపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్,, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గొట్టిపాటి రాఘవరావు, పట్టణ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, జనసేన పట్టణ అధ్యక్షులు తాతినేని రాము, మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో ఏపి మెడికల్ కౌన్సిల్ రెన్యువల్ ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రెన్యూవల్ తొలి సారి జిల్లాలో ప్రారంభించారు. శనివారం ఒంగోలులో ఏపిఎంసి చైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు పాల్గొని ప్రారంభించారు. ఏపిఎంసి సభ్యులు కె.వి సుబ్బానాయుడు, కళాశాల ప్రిన్సిపల్ పి.అశోక్‌కుమార్, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మన్నే వీరయ్య చౌదరి, పూర్వ అధ్యక్షులు డా. రావిపాటి జయశేఖర్, ఐఎంఏ ఒంగోలు అధ్యక్ష, కార్యదర్శులు డా. బిఎస్ సీతారామయ్య, డా. జాలాది మణిబాబు, డా. బిఎస్ ఎం.వి రమణారెడ్డి, సీనియర్ వైద్యులు డా. నల్లూరి రాఘవరావు, డా. కొమ్మి నరసింహారావు, డా. వెంకటేశ్వర్లు, డా. సూర్యనారాయణ, డా. కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఐఎంఏ కార్యదర్శి డా. జాలాది మణిబాబు రెన్యువల్ చేసుకోగా సర్టిఫికేట్‌ను చైర్మన్ శ్రీహరిరావు అందజేశారు.

# బాలుడి కిడ్నాప్ సుఖాంతం.. నిందితుడి అరెస్ట్

- 17 గంటల్లో బాలుడిని తల్లిఒడి చేర్చిన రేపల్లె పోలీసులు
- సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడి ఆచూకీ లభ్యం
- పోలీసులను అభినందించిన ఎస్పీ తుషార్ డూడి





రేపల్లె, మేజర్‌న్యూస్: అభం శుభం తెలియని నాలుగు సంవత్సరాల చిన్నారిని కిడ్నాప్ చేసిన నిందితుడిని పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి అదుపులోనికి తీసుకున్నారు. బాలుడి ఆచూకీ లభించడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. కిడ్నాప్ కు గురైన బాలుడిని సురక్షితంగా తల్లి చెంతకు చేర్చారు. ఘటనకు సంబంధించిన వివరాలను రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు మీడియాకు వెల్లడించారు. పట్టణానికి చెందిన ఉప్పల శ్రీలక్ష్మి (28) కు ప్రసాద్ తో ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి 4 సంవత్సరాల వయసుగల కుమారుడు భాను సిద్ధార్థ్ ఉన్నాడు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి గత కొంతకాలంగా వేరుగా ఉంటున్నారు. భాను సిద్ధార్థ తల్లి వద్ద ఉంటూ స్థానికంగా ఉన్న భాష్యం స్కూల్లో ఎల్ కే జీ చదువుతున్నాడు. భర్త నుండి వేరుగా ఉంటున్న శ్రీలక్ష్మిని, తనతో ఉండాలని, ముద్దాయి చరణ్ పలుమార్లు వేధిస్తుండడంతో ఆమె నిరాకరించింది. దీంతో కక్ష పెంచుకున్న చరణ్ శ్రవారం సాయంత్రం స్కూల్ నుండి వస్తున్న ఆమె కుమారుడిని బలవంతంగా ఆటోలో ఎక్కించుకుని కిడ్నాప్ చేసి తీసుకువెళ్లాడు. శ్రీ లక్ష్మీ ఫిర్యాదు మేరకు రేపల్లె పట్టణ సీఐ మల్లికార్జునరావు కిడ్నాప్ కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ తుషార్ డూడికి సమాచారం ఇచ్చారు. 4 సంవత్సరాల బాలుడి కిడ్నాప్ ఘటనని సవాలుగా తీసుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి, రేపల్లె డిఎస్పి ఏ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణ సీఐ మల్లికార్జునరావు వేమూరు సిఐ అంజనేయులు, ఎస్సై రాజశేఖర్, కొల్లూరు ఎస్సై అమర్ వర్ధన్, వేమూరు ఎస్ఐ శ్రీనివాసరావు, పోలీస్ కానిస్టేబుల్స్ వీరంజనేయులు, పూర్ణచంద్ర రావు, బుజ్జి బాబు, హెూమ్ గార్డ్ నాగరాజు సారధ్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక బృందాన్ని అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు దర్యాప్తును పరిశీలిస్తూ వారికి సలహాలు సూచనలు బాపట్ల జిల్లా ఐటీ కోర్ బృందం ఎస్సై నాయబ్ రసూల్ ఇచ్చారు. సిబ్బంది ఇచ్చిన సమాచారం ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, సీసీ కెమెరాలు పరిశీలించి నిందితుడు విజయవాడ వైపు వెళ్లినట్లు గుర్తించారు. విజయవాడ వైపు నుండి హైదరాబాదు వైపు నిందితుడు వెళ్ళటం, తిరిగి విజయవాడకు రావటం వంటి కదలికలను పరిశీలిస్తూ విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ లో బాలుడిని కిడ్నాప్ చేసి నిందితుడిని అరెస్టు చేసి, బాలుడిని సురక్షితంగా కాపాడేమన్నారు. కిడ్నాప్ కేసును గంటల వ్యవధిలోనే చేదించి బాలుడిని తల్లి చెంతకు చేర్చిన రేపల్లె డిఎస్పీ సారధ్యంలోని ప్రత్యేక బృందాలను జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ సీఐ మల్లికార్జునరావు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



## పింగళి 150వ జయంతి ఉత్సవాలకు పిలుపునిచ్చిన సాయిబాబు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పింగళి 150వ జయంతి ఉత్సవాలు ఈ ఏడాదంతా ఘనంగా నిర్వహించాలని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు.పింగళి వెంకయ్య 149వ జయంతి సందర్భంగా శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ జాతీయ జెండాకు రూపకల్పన చేసి,తెలుగు వారి కీర్తి పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎగురవేశారు పింగళి వెంకయ్య. దేశ విదేశాల్లో రెపరెపలాడే మువ్వన్నెల జెండా తెలుగువారి ఘనతను చాటు తున్నది. తెలుగు వారికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవ, ప్రతిష్టలను తీసుకువచ్చిన పింగళి చిరస్మరణీయులు. తెలుగువారికి తరతరాలకు తరగని పేరు, ప్రఖ్యాతు లను ఆర్జించి పెట్టిన పింగళి రుణం మనం తీర్చుకోలేనిది. జాతి అస్తిత్వానికి, మనుగడకు మూల మైన త్రివర్ణ పతాకాన్ని ఆయన మనకు అందించారు. ఏవివి ఉన్నత పాఠ శాల ఉపాధ్యాయులు ఉమా మహేశ్వర రావు, శ్రీనివాసరావు, మహాలక్ష్మి మాజీ కౌన్సిలర్ శివ నాగేశ్వరరావు, యశ్వంత్, రామకృష్ణ పాల్గొన్నారు.




## శుభప్రదమైనది శ్రావణమాసం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రావణ మాసం హిందువులకు శుభప్రదమైనదని బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు. కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ శ్రావణ మాసం హిందువులకు శుభప్రదమైన మాసమని లక్ష్మీ అమ్మవారు ఐశ్వర్య ప్రదాయిని ధర్మ రక్షా బంధనం కార్యక్రమం జరుపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. ఆగస్టు నెలలో ఒకటవ తేదీ నుండి 5వ తేదీ వరకు మండల సమావేశాలు, 9వ తేదీ రెండవ శనివారం సత్సంగం పౌర్ణమి సామూహిక హారతులు నిర్వహించాలని ,5, 19 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు. ప్రతి గ్రామంలో ధర్మరక్షాబంధన్ కార్యక్రమాలు ధార్మిక సమితి ఆధారంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మండల కన్వీనర్ నందిపాటి నాగమల్లేశ్వరరావు, ఊటుకూరు శ్రీనివాసరావు, తూనుగుంట్ల వెంకట సుబ్బారావు బుల్లిఅబ్బాయి కోటా ప్రసాదు, తుమ్మ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈసి అంటే ఎలిమినేట్ కాంగ్రెస్: గంటా అంజిబాబు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎలక్షన్ కమిషన్ ఎలిమినేట్ కాంగ్రెస్ అనే నినాదంతో కాంగ్రెస్ మిత్ర పక్షాలు ఇండియా కూటమి ఓట్లను తొలగిస్తూ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న వారిని గుర్తించి బీహార్‌లో 60 లక్షలు తొలగించడం జరిగిందని బాపట్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ కేంద్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంటా అంజిబాబు పేర్కొన్నారు. స్థానిక పటేల్ నగర్ ఫస్ట్ లైన్ లోని అంజిబాబు నివాసంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ బీహార్లో ఇండియా కూటమి అనుకూల వర్గాల ఓట్లను తొలగించారని ఈ విషయమై కేంద్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పార్లమెంట్లో ప్రస్తావించిన విషయాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజ్ ,జోగి సురేష్, దోనేపూడి రవిబాబు, శీలం సాగర్, మాజీ కౌన్సిలర్ బక్క రోశయ్య, చింతా బాబురావు, మేడి బోయిన గిరి తదితరులు పాల్గొన్నారు.




## విడుదలైన అన్నదాత సుఖీభవ నిధులు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: అన్నదాత సుఖీభవ–పి.యం.కిసాన్ నిధుల విడుదల కార్యక్రమం యొక్క లైవ్ టెలికాస్ట్ ను భట్టిప్రోలు–1 రైతు సేవా కేంద్రంలో శనివారం ప్రదర్శించటం జరిగింది.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు తహశీల్దారు యం.శ్రీనివాసరావు,డిప్యూటీ తహశీల్దారు శాంతలక్ష్మి,భట్టిప్రోలు సర్పంచ్ దారా రవికిరణ్మయి లు పాల్గొన్నారు.తహశీల్దారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా సంవత్సరానికి రూ 20, 000 లు పెట్టుబడి సహాయం రైతులకు ఇవ్వబడుతుంది కావున అర్హులైన ప్రతీ ఒక్కరూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ది పొందాలని కోరారు.మొత్తం 3 విడతలలో నగదు జమ జరుగుతుంది ఇప్పుడు తొలి విడత కింద రూ 7000 లు రూపాయలు రైతుల ఖాతాలలో నేరుగా జమ కాబడుతుంది అని తెలియ చేశారు.ఏమైనా వెబ్ లాండ్ కరెక్షన్లు ఉన్న యెడల మండల రెవెన్యూ ఆఫీసులో సరి చేయించుకోవలసిందిగా తెలియ చేశారు.ఈ కార్యక్రమం లో వి.ఎ.ఎ,డి. నాగూర్ వలీ మరియు దారా చెన్నయ్య,రైతులు ఎడ్ల లోకేష్,పోలన వెంకటరమణ,కుంచె వెంకటేశ్వరరావు తదితర రైతులు పాల్గొన్నారు.

## తెలుగు మీడియం రద్దుకు కంకణం దురదృష్టకరం: ఎఫ్ఏపిటిఓ



బాపట్ల, మేజర్‌న్యూస్: నూతన జాతీయ విద్యా విధానంలో సైతం స్థానిక భాషలో బోధన చేయాలని సూచించినా తెలుగు ప్రజల ఆత్మగౌరవం తెలుగు భాషాభిమానం నినాదంగా ఏర్పడిన ప్రభుత్వం సైతం తెలుగు మీడియం రద్దుకు కంకణం కట్టుకోవడం దురదృష్టకరం అని ఎఫ్ ఏ పి టి ఓ చైర్మన్ ఏ శేఖర్ బాబు. స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద శనివారం ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘం సమస్యలను పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ ఏ శేఖర్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాల నుండి విముక్తి కలిగించాలని అన్నారు. పిల్లలు బడికి వచ్చేది చదువు నేర్చుకోవడానికి ఉపాధ్యాయులు చదువు నేర్పటానికి అన్నట్టుగా ఉండేది కానీ ఇప్పటి పరిస్థితుల్లో మధ్యాహ్న భోజనం చిక్కులు గుడ్లు ఇవి తింటానికే పిల్లలు వస్తున్నట్లుగా వాటి లెక్క ఉపాధ్యాయులకు చెప్పాలన్నట్టుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. సిపిఎస్ రద్దు చసి ఓ పి ఎస్ అమలు చేయాలని నిరసన తెలియ జేస్తున్న కనీసం చర్చకు కూడా పిలవలేదన్నారు.



## వివాహ వేడుకలో కదిరి

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ కౌన్సిలర్, రాష్ట్ర టీడీపి రైతు అధికార ప్రతినిధి రాచమల్ల శ్రీనివాసులు రెడ్డి కుమార్తె వివాహం సందర్భంగా శనివారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కనిగిరిలోని వారి నివాస గృహానికి వెళ్లి వధువుని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్, కదిరి రమణయ్య, కదిరి పిచ్చయ్య, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, షేక్ రషీద్, మాజీ ఎంపిటిసి మునగల నారాయణ రెడ్డి, గోను చంద్రశేఖర్ రెడ్డి, ముత్యాల ప్రతాప్, మార్తల రాము, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా అనురాధ బాధ్యతలు



రేపల్లె, మేజర్‌న్యూస్: వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎంపికైన మత్తి అనురాధ భాస్కరరావు శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి రైతు సమస్యలపై స్పందిస్తానని చెప్పారు. రైతులు ధాన్యం నిల్వలో చేసుకునేందుకు అవసరమైన గెడ్డంలను సక్రమంగా నిర్వహించేలాగున చర్యలు తీసుకుంటామన్నారు. నాయకులు అధికారుల సూచనలతో రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి రైతు సుఖ సంతోషాలతో నిత్యం ఆనందంతో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలోని ఖాళీ స్థలాలలో పెరిగిన ముళ్లచెట్లు, పిచ్చిమొక్కలను సంబంధిత యజమానులు వెంటనే శుభ్రం చేసుకోవాలని మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు తెలియచేశారు. ఖాళీ స్థలాలలో చెట్లు పెరిగి పాములు, విషకీటకాలు చేరి, చుట్టుప్రక్కల వారు భయపడే పరిస్థితి ఏర్పడుతుందని స్థలాలలో చెత్త, చెదారాలు వేస్తున్నందున, చిన్నపాటి వర్షాలకు నీరు చేరి దోమల నిలయాలుగా మారుతున్నాయని కమీషనర్ పేర్కొన్నారు. ఈ రోజు మునిసిపల్ అధికారులు పట్టణంలోని ఖాళీ స్థలాలను గుర్తించి యజమానులకు నోటీసులు అందచేశారు. అడ్రస్ తెలియని స్థలాలలో ఈ స్థలం పురపాలక సంఘం నకు చెందినది అనే బోర్డులు పాతటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



అద్దంకి, మేజర్‌న్యూస్: రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ధర్మవరపు నాగేశ్వరరావు అన్నారు. అద్దంకి మున్సిపల్ కార్యాలయం నందు జరిగిన అన్నదాత సుఖీభవ పథకం విడుదల సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మూడు విడతలలో ఒక్కో కుటుంబానికి పి.యం. కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు బిందు మరియు తుంపర సేద్య పరికరాలు రాయితీ పై అందిస్తున్నట్లు తెలిపారు. అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగినేని రామకృష్ణ మాట్లాడుతూ పొగాకు రైతులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేస్తున్నదని, దానికొరకు ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు విడుదల చేసిందని అన్నారు. 80 శాతం రాయితీ పై వ్యవసాయ డ్రోన్ లు అందిస్తున్నారని తెలిపారు. అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిము మాట్లాడుతూ అద్దంకి నియోజక వర్గంలో 40288 మంది రైతు కుటుంబాలకు 27.62 కోట్ల రూపాయలు పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ సహాయం రైతుల ఖాతాలలో జమచేసినట్లు తెలిపారు. తహసీల్దార్ శ్రీ చరణ్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువమంది రైతులు అద్దంకి నియోజవర్గ రైతులు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఇంకా ఎవరైనా ఆధార్ తప్పుగా ఉన్న రైతులు వెంటనే తహసీల్దార్ కార్యాలయం లో సంప్రదించాలన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్‌లు కంపా రజినీ, మాగులూరి తిరుపతమ్మ, షేక్ జహీరా, అత్తులూరి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతా వెంకటేశ్వర రెడ్డి, కొరిశపాడు, పంగులూరు, బల్లికురవ వ్యవసాయాధికారులు రామ్మోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



## తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుంది

కర్లపాలెం, మేజర్‌న్యూస్: తల్లిపాల వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ పి.రామకృష్ణ అన్నారు. కర్లపాలెం పంచాయతీ బంగారురెడ్డిపాలెం అంగన్వాడీ కేంద్రంలో కర్లపాలెం ఐసీడీఎస్ సెక్టార్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. పౌష్టికాహారం ,కూరగాయలను ప్రదర్శించారు. అంగన్వాడీ కార్యకర్తలు బుర్ర కథ రూపంలో తల్లిపాల ప్రాముఖ్యతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీడీపీఓ లక్ష్మీపార్వతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు ఇవ్వాలన్నారు. తల్లిపాల వలన బిడ్డ, తల్లికి కూడా శారీరకంగా, మానసి కంగా లక్షణ లభిస్తుందన్నారు. గర్భవతులకు పోషకాహార కిట్లను అందజే శారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగ మల్లీశ్వరి, మహిళా కానిస్టేబుల్ శివ పార్వతి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## భట్టిప్రోలు 218 బూత్‌లో ఇంటింటి ప్రచారం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనలో–తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని 218 వ బూత్ లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఏర్పాటుచేసిన కుటుంబ సాధికార సారదులు, మరియు పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పార్టీ రూపొందించిన కరపత్రాలను అందించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కూరేటి బాలాజీ,కుంచే శంకర రావు,గుత్తికొండ వెంకటరత్నం, సోమరౌతు సుందరరావు,రామ కోటేశ్వరమ్మ ప్రసన్న, సుందరమ్మ,రమణ,తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని మెకానిక్ దుర్మరణం

అద్దంకి, మేజర్‌న్యూస్: కారు ఢీకొనడంతో ట్రాక్టర్ మెకానిక్ దుర్మరణ పాలయ్యాడు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. అందిన సమాచారం మేరకు బల్లికురవ మండలం వల్లాపల్లికి చెందిన షేక్ అల్లావుద్దీన్ (43) అద్దంకిలో ట్రాక్టర్మెకానిక్ గా పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి విధులు నిర్వహించిన అనంతరం స్వగ్రామం వెళుతుండగా కలవకూరు గ్రామ ఆరంభంలోని పెట్రోలు బంకు వద్ద అదే రహదారిలో వెళుతున్న కారు ఢీకొట్టింది. గాయపడిన అల్లావుద్దీన్ ను స్థానికులు గమనించి అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన కారును గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మృతుని భార్య ఫాతిమాబీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య తోపాటు ఇద్దరు సంతానం ఉన్నారు.



## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 20 నుండి 25 వరకు ఒంగోలులో జరగనున్న సిపిఐ 28 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ పిలుపునిచ్చారు. స్థానిక దర్శి చెంచయ్య భవనంలో శనివారం మధ్యాహ్నం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి కె.శ్రీదేవి అధ్యక్షత వహించారు. కామ్రేడ్ సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భావం తర్వాత ఒంగోలు నగరంలో రాష్ట్ర మహాసభలని మొట్టమొదటిసారిగా నిర్వహించటం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కుమారి, మానస, దీపిక, జులేఖ, స్కూల్ ఆయాల సంఘం జిల్లా నాయకురాలు దాసరి సునీత మహిళా సంఘం నాయకులు షేక్ బషీరా, రామనబోయిన అంజమ్మ పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను చేయండి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎనుబరి రవీంద్రబాబు, నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్ అన్నారు. శనివారం మండలంలోని పలువురు అధికారులను కలిసి రాష్ట్ర మహాసభలకు విరాళాలు సేకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఏర్పడిన తర్వాత ప్రకాశం జిల్లాలో తొలిసారి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర మహాసభలు వైభవంగా 30 వేల మందితో భారీ ప్రదర్శన 100 డబ్బులు వెయ్యి గొంతులు ఒంగోలులో పురవీధులలో నృత్యం చేయనున్నారు ఈ మహాసభలు ఈనెల 20 నుండి 25 వరకు అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందని ప్రజల అభివృద్ధి పరమావధిక పనిచేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అందుకు అందరూ సహాయ సహకారాలు అందించి ఈ మహాసభలను విజయవంతానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ క్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పొల్లా సుబ్రమణ్యం, ఎంపీడీవో మహబూబ్ బాషా, ఈవోపీఆర్డీ ఒంగోలు అన్నమ్మ, ఎమ్మార్వో ఎన్.వాసు, ఎంఈఓ దాస్ ప్రసాద్, ఉపాధ్యాయులు గొరిగె సుబ్రమణ్యం కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం లో కనిగిరి మండల కార్యదర్శి జీపి రామా రావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, రైతు సంఘం జిల్లా నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, కనిగిరి మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## వరికూటిని పరామర్శించిన టిజేఆర్

రేపల్లె, మేజర్‌న్యూస్: ఉన్నత చదువులు చదువుకొని సుదీర్ఘంగా రాజకీయాలలో ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న వేమూరు నియోజకవర్గ వైసిపి పరిశీలకులు అశోక్ బాబు పై దాడి అమానుషం అని వైసిపి ఇన్చార్జ్ అశోక్ బాబును పరామర్శించిన ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు టీజేఆర్ సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు శనివారం ప్రభుత్వ వైద్యశాలలో దీక్ష చేస్తున్న అశోక్ బాబును టి. జె ఆర్ పరామర్శి ంచి అనంతమైన మాట్లాడుతూ రైతుల కోసం పోరాటం చేస్తున్న వ్యక్తిపై పోలీసు వ్యవస్థ ఒక రౌడీగా గుండా గా రోడ్డు మీద ఈడ్చుకుంటూ చేసిన అవమానాన్ని రాష్ట్ర దళిత జాతి తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. రానున్న రోజుల్లో 2027లో ఎన్నికలు వచ్చినా 29 లో ఎన్నికలు వచ్చినా రాష్ట్రానికి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటాం అని తెలిపారు.

## వరికూటిని పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్



రేపల్లె మేజర్ న్యూస్: రైతు పక్షాన నిలబడి రైతుల కోసం పోరాటాలు చేస్తున్న అశోక్ బాబు ప్రయత్నం హర్షనీయం అని మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి కోన రఘుపతి అన్నారు. రైతుల కోసం పోరాడుతూ పోలీసుల దాడిలో గాయపడి రేపల్లె ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వేముల నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ అశోక్ బాబును పరామర్శించారు. అనంతరం కోన మాట్లాడుతూ రైతు పక్షాన నిలబడి రైతుల కోసం పోరాటాలు చేస్తున్న అశోక్ బాబు ప్రయత్నం హర్షనీయం అన్నారు. ఈ దాడి చూస్తుంటే ఒంటి చేత్తో నలిపేస్తా అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు గుర్తుకు వస్తున్నా యన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని పోలీసుల అన్నదండలతో ప్రస్తుత నాయకులు దారుణాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. కడుపు కాలిన రైతు తిరగబడితే పతనం తప్పదని హెచ్చరిస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో 80 శాతం మంది ప్రజలు వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. అలాంటి రైతులకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న రైతు సంక్షేమానికి కృషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. .ఏ స్థాయి ఉద్యమానికైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మేమంతా సిద్ధంగా ఉన్నాం అన్నారు. అశోక్ బాబుకు మద్దతుగా రైతులకు వెన్నుదన్నుగా పార్టీ శ్రేణులు రోడ్డు మీదకు రావడానికి సిద్ధంగా ఉన్నాయి అని హెచ్చరించారు.

## అన్నదాత సుఖీభవ, రీసర్వే సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలి

**- తహశీల్దార్ హుస్సేన్**

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో రీసర్వే జరిగిన భూముల రైతుల జాయింట్ ఎల్పీయంల పరిష్కారానికి అదేవిధంగా అన్నదాత సుఖీభవ అందని రైతులు సంబంధిత పత్రాలు తీసుకుని సచివాలయ రెవెన్యూ వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రీసర్వే అయిన గ్రామాలకు చెందిన రైతుల జాయింట్ ఎల్పీయంలకు సంబందించి సమస్యల పరిష్కారానికి రైతులు దరఖాస్తు చేసుకునేందుకు ఎటువంటి రుసుం చెల్లించకుండా ఈ సంవత్సరం డిసెంబర్ 31వ తేది వరకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు రైతులు సచివాలయ రెవెన్యూ అధికారులను కలిసి పరిష్కరించుకోవాలని తహశీల్దార్ తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం సంబందించి సమస్యలు ఉన్న రైతులు తమ భూముల హక్కుపత్రాలు ఆధార్ నకలు తీసుకుని సచివాలయ రెవెన్యూ అధికారులను సంప్రదించాలని మండలంలో అన్నదాత సుఖీభవ పథకం అందని రైతులు 1805 మంది ఉన్నట్లు వ్యవసాయశాఖ నివేదిక ఇచ్చినట్లు అర్హత కలిగిన సాంకేతిక సమస్యల వలన అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధిపొందని రైతులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకుని ఈనెల 15వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు ఉపయోగించుకోవాలని తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు.

## బళ్లారి రాఘవ జీవితం స్ఫూర్తిదాయకం : జేసి గంగాధర్‌గౌడ్

**సూర్య ప్రతినిధి బాపట్ల**




ప్రముఖ రంగస్థల నటుడు, సామాజిక సంస్కర్త బళ్లారి రాఘవ జీవితం స్ఫూర్తిదాయకమని ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్ అన్నారు. బళ్లారి జయంతిని పురస్కరించుకొని బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి, ఆర్డీవో గ్లోరియ, తహశీల్దార్ షేక్ సలీమా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని రాఘవ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బళ్లారి రాఘవ కేవలం నటుడే గాక సామాజిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన కళాకారుడని పేర్కొన్నారు. భావోద్వేగాలకు, వాస్తవికతకు ప్రాధాన్యత ఇచ్చిన ఆయన నాటకాలు సమాజాన్ని చైతన్య పరిచేలా ఉన్నాయని కొనియాడారు. కళను వినోదంగా కాకుండా సామాజిక మార్పు కోసం వేదికగా వాడిన ఘనత రాఘవ దేనన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం






త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ అధ్యక్షత వహించడం జరిగింది, ఎంపీడీఓ రాజ్ కుమార్ ఏర్పాటు చేసిన అజెండా ప్రకారం ముందుగా ప్రభుత్వ వైద్యాధికారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ హాస్పటల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారికి చేసే వైద్య సేవలు గురించి వివరించడం జరిగింది. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయడానికి సంబంధిత వైద్య సిబ్బంది అన్నివేళలా అందుబాటులో ఉంటారని తెలియజేశారు, అత్యవసర సేవలకు సంబంధించి స్నేక్ బైట్, కుక్క కాటుకు, కోతులు వల్ల గాయాలు పాలైన వారికి కావలసిన వ్యాక్సినేషన్ అందుబాటులో ఉంటుందని తెలియజేశారు, తర్వాత అన్న సముద్రం, దూపాడు పిహెచ్చి డాక్టర్స్ మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి కార్పొరేట్ హాస్పిటల్కు వెళ్లి అనవసరమైన ఖర్చులు చేయకుండా సాధ్యమైనంత వరకు వచ్చిన పేషెంట్స్‌కు మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం సివిల్ సప్లై సంబంధించిన డిటి మాట్లాడుతూ 25వ తారీకు నుండే అంగవైకల్యం కలిగిన వారికి వృద్ధాప్యంలో ఉన్న వారికి ఇంటి వద్దకే వచ్చి రేషన్ బియ్యం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. తదుపరి మండల వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పొలం పిలుస్తోంది అనే కార్యక్రమం ద్వారా వ్యవసాయదారులకు సంబంధించిన పొలాల్లోకి వెళ్లి అక్కడ పొలం చాయలు పరిశీలించి అధిక దిగుబడి రావాలంటే ఏ పంట వేయాలో, ముందుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని, జరుగుతుందని తెలియజేశారు, రైతులకు సంబంధించి విత్తనాలు ఎరువులు అందుబాటులో ఎల్లవేళలా ఉంటుందని తెలియజేశారు, మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను అందించి గతం కంటే మంచి ఫలితాలను రాబట్టేందుకు తమ వంతుగా కృషి చేస్తామని వారు తెలియజేశారు. మిగతా శాఖల వారు కూడా నామకే వాస్తిగా పాల్గొన్నారు తప్ప వారి సంబంధించిన, చేసిన పనుల గురించి గానీ, అభివృద్ధి గురించి చెప్పకపోవడం గమనార్హం, కారణం గత పది మాసముల నుండి మండల గ్రామాల అభివృద్ధి కొరకు కేటాయించబడే ఆర్థిక సంఘం నిధులు రాకపోవడమే కారణమని కూడి వచ్చిన కొందరు గుసగుసలాడటం గమనార్హం.




## డ్రోన్లతో వ్యవసాయం చేస్తున్న దేశం మన భారతదేశం: నామన

బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: ఇతర దేశాలు డ్రోన్లతో యుద్ధాలు చేస్తున్నాయని భారతదేశంలో మాత్రం డ్రోన్లతో వ్యవసాయం చేస్తున్నామని ఎన్డిఏ ప్రభుత్వాన్ని జనసేన పార్టీ బాపట్ల సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ కొనియాడారు. బాపట్ల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రైతు కుటుంబాలకు పెట్టుబడి సాయం క్రింద ఆర్థిక సహాయం మొదటి విడత విడుదల సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విశిష్టత అతిథిగా నామన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామన మాట్లాడుతూ నియోజకవర్గంలో 18,385 రైతు కుటుంబాలకు మొదటి విడత రూ.7,000 లు చొప్పున పెట్టుబడి సహాయం రూ.12 కోట్ల, 39 లక్షలు అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలోని ప్రభుత్వ శాఖలన్నీ నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ శాఖలన్నీ అనుసంధానం చేసుకొని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఇతర దేశాల్లో డ్రోన్లతో యుద్ధాలు చేస్తుంటే మన భారతదేశంలో డ్రోన్లతో వ్యవసాయం చేస్తున్నారని కూటమి భాగస్వామ్యమైన ఎన్డిఏ ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తెదేపా జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## అవగాహనతోనే ఆత్మ రక్షణ

దర్శి, మేజర్‌న్యూస్: బాలికలకు సమాజంపై అవగాహన కలిగి ఉంటే కొంతమేర ఆత్మ రక్షణగా ఉంటుందని జిల్లా ఎస్పీ ఆర్.దామోదర్ అన్నారు. దర్శి మండలం, పోతకమూరు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ చదువుతున్న విద్యార్థులకు గుడ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, హెల్మెట్‌పై కూడా ఎస్.పి దామోదర్ అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం మరియు స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. ఫోన్లో అనవసరమైన, తెలియని వాటి జోలికి వెళ్ళరాదని, సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి, బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోని జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయం పొందాలంటే అటువంటి సమయంలో సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ – 100,112కు కాల్ చేయడం ద్వారా సత్వర సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ దామోదర్ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్సి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు తీరు మార్చుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రైతు సమస్యలపై నిరాహార దీక్ష చేస్తున్న వేమూరు వైసీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబును రేపల్లె పోలీసులు అక్రమంగా అరెస్టు చేయటం దుర్మార్గమని మాజీ మంత్రి పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. భట్టిప్రోలు గంగోలు కాలువ తూటి కాడను పూర్తిగా తొలగించకుండా పనులు ఆపివేయటంతో శుక్రవారం రాత్రి రేపల్లె ఇరిగేషన్ డీఈ కార్యాలయం వద్ద అశోక్ బాబు నిరాహారదీక్ష ప్రారంభించారు. దీక్షకు అనుమతి లేదంటూ రేపల్లె పట్టణ పోలీసులు అశోక్ బాబును అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు ప్రభుత్వ వైద్యశాలలో అశోక్ బాబు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. అశోక్ బాబు పరామర్శించేందుకు వచ్చిన మాజీ మంత్రి పేర్ని నాని విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనైనా కాలువలను రిపేరు చేసి రైతులకు సక్రమంగా సాగునీరు అందించాలని అశోక్ బాబు ఆందోళన చేస్తుంటే అక్రమంగా నిర్బంధించటం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు, అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చిత్రాలు ఓబెద్, బాలాజీ, వైయస్సార్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు కరేటి శేషగిరి, మేడికొండ అనిల్, అబ్దుల్ కుదూస్, కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: అంగన్వాడి సెంటర్లకు ఇచ్చిన సెల్‌ఫోన్లు పోషణ ట్రాకర్, బాల సంజీవిని యాప్ అమలుకు సపోర్ట్ చేయడం లేదని, లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్, ఓటిపి, ఎఫ్ఆర్ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలనే నిబంధన అమలు చేయడానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు (ఐటియుసి) ఏ.శారదా దేవి, ఎం.మాధవిలు డిమాండ్ చేశారు. ఎఫ్ఆర్ఎస్ ను రద్దు చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని యాప్‌లను ఒక యాప్‌గా మార్పు చేయాలని, సెంటర్ నిర్వహణకు ట్యాబులు ఇవ్వాలని, 5జి నెట్‌ను ఇవ్వాలన్నారు. సెల్ ఫోన్లన్నీ ఈ నెల 4న సీడీపీవో కార్యాలయంలో తిరిగి ఇస్తామని, 5నుండి ఆన్లైన్ వర్క్ చేయలేమని తెలిపారు. అంగన్వాడీల సెంటర్లోని హాజరు, లబ్ధిదారుల ఆహారం పంపిణీ అన్నింటిని రికార్డులో రాస్తామని తెలిపారు. ప్రధానమంత్రి మాతృ వందనం పథకాన్ని అంగన్వాడీలకు అప్పగించరాదని అన్నారు అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని మినీ అంగన్వాడీలను మెయిన్ వర్కర్లుగా మార్చాలని జీవో ఇవ్వాలని గ్రాట్యూటీ జీవోలో మార్పులు చేయాలని హెల్పర్ల పదోన్నతులకు గైడెన్స్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి కె.వి.రమణ, సహాయ కార్యదర్శి ఊరు మార్పు జోసఫ్, రైతు సంఘం కార్యదర్శి ధాకాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరిన శ్రీ కంచి కామాక్షమ్మ వారి పూజలు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో శ్రావణమాసం 9వ రోజు శనివారం పేర్ల వెంకట రంగారావు–వెంకట శ్రీదేవి దంపతుల గృహంలో.శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కంచి కామాక్షమ్మ వారి అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ నిర్వహించారు.ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ కామాక్షి అమ్మవారి విగ్రహం ఎవరూ చెక్కినది కాదని, పరమ అద్భుతమైనవిగ్రహము చేస్తే క్రింద నుంచి రంధ్రము చేసి దించుతారు. విగ్రహం కదలదన్నారు. పరదేవత దేనికి అంటుకొని నిలబడదు.ఆధార పీఠము లేదు గాలిలో ఉంటుంది. అర్చకులు గట్టిగా త్రోస్తే కదులుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ నాగరాజకుమారి,బూర్లె హేమపద్మ మద్దుల నళిని,తూనుగుంట్ల శ్రీవాణి, తూనుగుంట్ల కన్యక,దర్శి శశి,మద్దుల సరస్వతి,పేర్ని రామసీత మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# సెయింట్ ఆన్స్‌లో ముగిసిన డ్రోన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాపు



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాలలో బిటెక్ విద్యార్థులకు గత 6 రోజులుగా నిర్వహిస్తున్న డ్రోన్ డెవలప్‌మెంట్ యూజింగ్ ఎఐపై వర్క్ షాపు శనివారం విజయవంతంగా ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆర్టిన్ స్మార్ట్, ఇ.పి.ఐ.టి రీసెర్చ్ ల్యాబ్స్ హైదరాబాద్ వారి సంయుక్త సహకారముతో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో బిటెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఇ.సి.ఇ) విభాగ విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జగదీష్ బాబు తెలియజేశారు. ఈ వర్క్ షాపు నందు విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా డ్రోన్ డెవలప్‌మెంట్‌పై అవగాహన కల్పించి, వాటి తయారి, వినియోగంపై శిక్షణ ఇవ్వబడినదని ఇ.సి.ఇ విభాగాధిపతి డా.డి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులకు స్వతహాగా కోడింగ్ ద్వారా డ్రోన్స్‌ను ఫ్లై చేయడం జరిగింది. విద్యార్థులు తమకు అందిన ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకొని యాజమాన్యానికి, ప్రిన్సిపల్, ఈసీఈ విభాగ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇంటరాక్టివ్ వర్క్ షాపునకు ఆర్టిన్ స్మార్ట్ ఇ.పి.ఐ.టి రీసెర్చ్ ల్యాబ్స్ నుండి వి.వరుణ్ (సి.ఇ.ఒ), యల్.సూర్యప్రకాష్ (కో డైరెక్టర్), కె.ప్రశాంత్, వి.చరణ్, యస్.కె.రఫి, డి.విలియమ్స్‌లు పాల్గొని విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. ఈ ఇంటరాక్టివ్ వర్క్ షాపునకు డా.పి.శ్రీనివాస రావు, డా.జి.శ్రీనివాస రావులు, కో ఆర్డినేటర్లుగా, జి.కోటేశ్వర రావు, యన్. శ్యామల, టి.శివలీల, జాన్ వర కుమార్‌లు, కో ఆర్డినేటర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇ.సి.ఇ విభాగ అధ్యాపకులు, మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# రైతులకు పిఎం కిసాన్ నిధులు విడుదల




వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల అసెంబ్లీ నియోజక వర్గస్థాయి 'అన్నదాత సుఖీభవ' పీఎం కిసాన్ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం మద్దులూరి మాలకొండయ్య అధ్యక్షతన పాపాయి పాలెం రైతు సేవా కేంద్రం నందు జరిగినది. ఈ కార్యక్రమంలో చీరాల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని దాదాపు 7368 మంది రైతులకు ఒక్కొక్కరికి 7000 రూపాయల చొప్పున మూడు కోట్ల 4.59 కోట్ల రూపాయలు జమ కాబడినది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మరియు ముఖ్య మంత్రి లైవ్ వీక్షణ కార్యక్రమంను రైతులకు చూపించడం జరిగింది. రైతులకు విత్తనాలు మరియు ఎరువులు కొరత లేకుండా చూస్తానని ఎమ్మెల్యే మాట ఇచ్చి ఉన్నారు. ఎవరికైనా అన్నదాత సుఖీభవ డబ్బులు పడకపోయినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 155251 నెంబర్‌కు కాల్ చేసి మీ సమస్యను వివరించాలని చెప్పి ఉన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో ప్రభాకర్ నాయుడు, ఏడిఏ రత్నకుమారి అదే విధంగా సబ్ డివిజన్ అధికారులు, చీరాల, వేటపాలెం మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది అదేవిధంగా నియోజకవర్గంలోని రైతు సోదరులు పాల్గొన్నారు.

## రెండు ఓట్లు కలిగి ఉండటం చట్ట ప్రకారం నేరం: ఆర్డీఓ



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత ఎన్నికల నిబంధనల ప్రకారం ఒక పౌరుడు రెండు ఓట్లు కలిగి ఉండటం చట్ట ప్రకారం నేరమని ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న తెలిపారు. శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెల నియోజకవర్గం స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మీటింగ్ ఏర్పాటు చేస్తున్నామని ప్రతినిధుల సలహాలు సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. ఒంగోలు నియోజకవర్గంలో రెండేసి ఓట్లు కలిగిన వారు వెంటనే ఒక ఓటును రద్దు చేసుకోవాలనికోరారు. ఒక్క పౌరుడు ఒక్క ఓటు మాత్రమే కలిగి ఉండాలని రెండవ ఓటును కలిగి ఉండడం కేంద్ర ఎన్నికల నిబంధనల ప్రకారం శిక్షర్హ నేరమని, ఆలా రెండేసి ఓట్లు కలిగిన వారిమీద ఎన్నికల సంఘం వారు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోర టం జరిగింది. ఒంగోలు నగరంలో చనిపోయిన వారి ఓట్లు తొలిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతికుమార్, జిల్లా ఎలక్షన్ సెల్ రీప్రజెటీటివ్, టీడీపీ స్వరూప్, కాంగ్రెస్ పార్టీ రసూల్, బీజేపీ గుర్రం సత్యం, అధికారులు పాల్గొన్నారు.

# బరువు తగ్గాల్సిన అవసరం ఉందా? రాత్రి భోజనంలో అలాంటి ఆహారాలు తినండి


చాలా మందికి బరువు పెరగడానికి ఇబ్బంది ఉండదు. కానీ బరువు తగ్గడం వారికి పెద్ద సమస్య. శరీర ఊబకాయం కారణంగా ఏదైనా సామాజిక కార్యకలాపాల్లో పాల్గొనడానికి వారు పట్టించు కోవడం లేదు. ఈ సమయంలో, వారు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తారు.

మార్కెట్లో లభించే బరువు తగ్గించే మాత్రలు, ఇతర వైద్యపరమైనవి తినడం ప్రారంభించిన ప్పుడు, మీరు తాత్కాలికంగా బరువు కోల్పోతారు, దాన్ని ఆపిన వెంటనే బరువు పెరుగుతారు. ఈ సమయంలో ఎటువంటి దుష్ప్రభావాలు లేని ఇంటి నివారణలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి.

కొందరు త్వరగా బరువు తగ్గాలనే ఆశతో విందును కూడా దాటవేస్తారు. కానీ ఇది పరోక్షంగా బరువు తగ్గించే ప్రయత్నాలకు భిన్నంగా పనిచేయ వచ్చు. ఇలా చేయడం వల్ల రాత్రి మీరు నిద్రపోకుండా చేస్తుంది. దాంతో రాత్రి మేల్కొని ఉండటానికి సహాయపడుతుంది మరియు అనారోగ్యకరమైన, అధిక కేలరీలు ఉన్న ఆహారాలను తినడం పెంచుతుంది.

ఇది మీ అభిరుచిని నాశనం చేయడమే కాదు, మరుసటి రోజు ఉదయం మీకు అలసట మరియు నీరసపరిచే అనుభూతిని కలిగిస్తుంది మరియు రోజు కార్యకలాపాలను నిర్వహించలేక పోతుంది. ఆహారం కూడా హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అందువల్ల, బరువు తగ్గడానికి, మీరు బాగా నిద్రపోవాలి నిద్రించే ముందు మంచి పోషకమైన ఆహారాన్ని తినాలి. రండి, రాత్రిపూట తినగలిగే పది ఆరోగ్యకరమైన ఆహారాన్ని చూద్దాం ...

**చెర్రీస్**
ఇవి భోజనం తర్వాత ఆకలిని తీర్చడమే కాక, బాగా నిద్రపోవడానికి కూడా సహాయపడ తాయి. చెర్రీస్ లో మెలటోనిన్ అనే పోషకాన్ని కలిగి ఉంటుంది, ఇది నిద్రను నియంత్రిం చడంలో సహాయపడు





తుంది. యాంటీఆక్సి డెంట్లు మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏజెంట్లు దీనిని నివారించడంలో సహాయపడతాయి.

**పెరుగు:** వీలైతే గ్రీకు పెరుగు అయిన పెరుగును తీసుకురండి. ఇంట్లో స్వయంగా తయారుచేసే మోజారెల్లా కూడా మంచిది. రాత్రి భోజనంలో పెరుగు తీసుకోవడం మంచి ప్రోటీన్ మరియు తక్కువ చక్కెరను అంది స్తుంది. ప్రోటీన్ కడుపు నిండినట్లు చేస్తుంది మరియు రాత్రి సమయంలో కండరాలు పెరగడానికి సహాయపడుతుంది. ప్రోటీన్ శరీర కొవ్వును కరిగించి బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**వేరుశెనగ వెన్న:** బరువు తగ్గడానికి ఉత్తమ ఎంపిక ఏమిటంటే గోధుమ పిండితో తయారు చేసిన రొట్టె ముక్కపై వేరుశెనగ వెన్న లేదా వేరుశెనగ బటర్ పూత పూసి తినడం. పీనట్ బటర్ లో ప్రోటీన్ కండరాలను నిర్మించడానికి మరియు ఆరోగ్య కరమైన కడుపులను పూర్తిగా అనుభూతి చెందడానికి సహాయపడుతుంది.

కాటేజ్ చీజ్ కూడా బరువు తగ్గడానికి రాత్రి పడుకునే ముందు తినడానికి గొప్ప ఆహారం. కేసిన్ ప్రోటీన్ అధిక మొత్తంలో కడుపు నిండుగా ఉంచుతుంది మరియు దెబ్బతిన్న కండరాలను సరిచేయడానికి సహాయపడుతుంది. ఇది కేలరీలను తగ్గిస్తుంది మరియు అవాంఛిత కొవ్వును కరిగించ డానికి సహాయపడుతుంది. టర్కీ మాంసంలో లభించే ట్రిప్టోఫాన్ అనే పోషకం మీకు బాగా నిద్రించడానికి సహాయపడుతుంది మరియు రాత్రి బరువు తగ్గించేవారికి మంచి ఎంపిక. దీనిలోని ప్రోటీన్ కండరాలను నిర్మించడంలో సహాయపడు తుంది మరియు కొవ్వును కరిగించడం ద్వారా బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. టర్కీని శాండ్‌విచ్ రూపంలో తినడం మంచిది.

**చాక్లెట్ మిల్క్:** కొవ్వును కరిగించడానికి చాక్లెట్ బ్లెండెడ్ పాలు కూడా చాలా బాగుంటుంది. పాలలో కాల్షియం బొడ్డు కొవ్వును కరిగించ డానికి సహాయపడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం 1000 మిల్లీగ్రాముల కాల్షియం తీసు కోవడం వల్ల 18 పౌండ్ల కొవ్వు కరిగిపోతుంది. పాలలో విటమిన్ డి కాల్షియం గ్రహించడానికి సహాయపడుతుంది.

**బాదం:** ఇందులో ఐదు గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది దెబ్బతిన్న కండరాలను రాత్రి పూట రిపేర్ చేయగలదు. బాదంపప్పులో కరిగే ఫైబర్ కడుపు నిండినట్లు చేస్తుంది మరియు ఎక్కువగా తినకుండా నిరోధిస్తుంది. కొవ్వును కరిగించడానికి బాదం గొప్ప ఆహారం.

**అధిక ఫైబర్ ఆహారాలు**
అధిక మొత్తంలో కరగని ఫైబర్ ఉన్న ఆహారాన్ని రాత్రి తరచుగా తినాలి. అధిక ఫైబర్ తృణ ధాన్యాలు మంచి ఎంపిక. కరగని ఫైబర్ తీసుకోవడం కొవ్వును కరిగించడానికి మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుందని ఒక అధ్యయనం కనుగొంది.

గ్రీన్‌టీ వల్ల అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా గుండె ఆరోగ్యం, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. రాత్రి భోజనం తర్వాత ఒక కప్పు గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా, మీరు బరువు పెరగవచ్చు, అదే సమయంలో ఈ ప్రయోజ నాలను కూడా పొందవచ్చు. గ్రీన్ టీలోని కొన్ని పోషకాలు ముఖ్యంగా రాత్రి సమయంలో ఎక్కువ కొవ్వును కరిగించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. గుడ్లలో ప్రోటీన్ మరియు ఇతర పోషకాలు అధికంగా ఉంటాయి మరియు రాత్రి భోజనంలో చేర్చడానికి మంచి ఎంపిక. ఒక పెద్ద గుడ్డు దెబ్బై ఎనిమిది కేలరీలను కలిగి ఉంటుంది మరియు ఇతర పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. కాబట్టి ఈ వ్యాసం మీకు ఉపయోగకరంగా ఉందని మీరు భావిస్తే, మీ స్నేహితులతో పంచుకోండి.



## బిడ్డలకు తల్లిపాలు శ్రేష్టం




వేటపాలెం, మేజర్‌న్యూస్: వ్యాధి నిరోధక శక్తి తల్లి పాలకే సిడిపిఓ ఝాన్సీ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి పాలు ఇవ్వాలని, ఆ పాలలోవ్యాధి నిరోధక శక్తి ఉన్నదని సిడిపిఓ టి.ఝాన్సీ తెలిపారు. వేటపాలెం పట్ట బద్రుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎయిమ్స్ ఫర్ సేవ సేవలో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను మండల పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ ప్రసవించిన స్త్రీ గంటలోపు బిడ్డకు పాలిస్తే అది వెలకట్టలేని వ్యాధినిరోధక టీ కానీ వెల్లడించారు. అంగనవాడి కార్యకర్తలు గృహ సందర్శనకు వెళ్ళినప్పుడు గర్భవతులకు, బాలింతలకు, యువతులకు అవగాహన కల్పించాలని అన్నారు. పిహెచ్ సివైద్యులు స్వాతి కిరణ్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలి అన్నారు. 9 ఏళ్ల పాటు పీహెచ్సీలో పౌష్టికాహారం, సామూహిక సీమంతాలు చేసినట్లు వివరించారు. 16మంది బాలింతలకు బేబీ కిడ్స్, ఐదుగురికి సీమంతలను చేశారు. ఆరోగ్యవంతమైన ముగ్గురు బిడ్డలను గుర్తించి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నారాయణస్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సజ్జపుష్పవల్లి, శేషమ్మ, సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి బట్ట మోహన్ రావు, వ్యవస్థాపక సభ్యులు పి.అనంతలక్ష్మి, నాగాంజనేయులు, శరత్ బాబు, వాసవి, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్లో ఘటనపై సమగ్ర విచారణ చేయండి: ఎస్ఎఫ్ఐ

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి ఎస్సీ బాలికల హాస్టల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని యొక్క జుట్టును తెల్లవారుజామున తెలియని వ్యక్తులు కత్తిరించారు. ఈ విషయాన్నిసోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సి.హెచ్..వినోద్, సహాయక కార్యదర్శి జి . దేవరాజు విద్యార్థిని యొక్క కుటుంబంతో ఆవిద్యార్థినితో మాట్లాడి విషయాలను అడిగి తెలుసుకున్నారు. స్కూల్స్ సిబ్బంది, హాస్టల్ పరిసర ప్రాంత ప్రజలతో మాట్లాడినప్పుడు హాస్టల్ సిబ్బంది పర్యవేక్షణ లోపం స్పష్టమవుతుంది. హాస్టల్ వార్డెన్ స్థానికంగా నివాసం ఉండి, చిన్నచిన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలి.జిల్లా అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని సమస్యను వెంటనే పరిష్కరించి ఈ హాస్టల్ సజావుగా సాగడానికి, విద్యార్థుల మధ్య స్నేహభావం పెంచి, స్వేచ్ఛ వాతావరణం కల్పించడానికి అవసరమైన చర్యలు వెంటనే చేయాలి.